తరంగాలు
రిపోర్టర్లు కావలెను
అతి తక్కువ కాలంలో తెలుగు రాష్ట్రాల్లో అత్యంత ప్రజాదరణ పొందుతున్న 'తరంగాలు' జాతీయ దినపత్రిక నందు పనిచేయుటకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని జిల్లాలోని అన్ని మండలాల నుండి రిపోర్టర్లు కావలెను.
సంప్రదించండి...
94949 23460

ఎడిటర్ : గద్దం నారరాజు
RNI . TELTEL / 2022 / 83463
జాతీయ దిన పత్రిక

# తరంగాలు

Tharangalu Daily News Paper
ప్రతి అక్షరం.... సామాన్యుడి అస్త్రం...

హైదరాబాద్
ఆదివారం
19 జనవరి 2025
సంపుటి : 207
సంచిక : 2
పేజీలు : 12
వెల రూ.5.00

Epaper : WWW.tharangalu.comEpa
Published From: Hyderabad,Circulated: Hyderabad,Nalgonda,Khammam,Rangareddy,sangareddy,Warangal,Kurnool,Kadapa,Amaravathi,Krishna



## కలిసి పనిచేద్దాం

- తెలంగాణలో పెట్టుబడి అవకాశాలపై చర్చ
- పర్యావరణ, శాస్త్ర, సాంకేతిక రంగాలపై సానుకూలత..
- సంయుక్తంగా చేపట్టే ప్రాజెక్టులకు కార్యచరణ
- తోడ్పాటు అందిస్తామన్న వాణిజ్య మంత్రి గ్రేస్..

### సింగపూర్ వాణిజ్య మంత్రితో సీఎం రేవంత్ రెడ్డి భేటీ

హైదరాబాద్,తరంగాలు

సింగపూర్‌లో పర్యటిస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో తెలంగాణ రైజింగ్ ప్రతినిధి బృందం సింగపూర్ వాణిజ్య, పర్యావరణ మంత్రి గ్రేస్ ఫు హైయిన్‌తో భేటీ అయింది. తెలంగాణతో వివిధ రంగాలలో సింగపూర్ ప్రభుత్వ భాగస్వామ్యంపై ఈ సందర్భంగా చర్చలు జరిపారు. -మిగతా 2 లో



## బడ్జెట్‌లో కొత్త ఆదాయపన్ను చట్టం

- మరింత సరళతరంగా ఉండేలా చర్యలు
- పాతచట్టంపై అధ్యయనానికి కమిటీ
- కసరత్తు చేస్తోన్న కేంద్ర ప్రభుత్వం ?

న్యూఢిల్లీతరంగాలు

కొత్త ఆదాయపన్ను చట్టం కోసం కేంద్రం కసరత్తు చేస్తోందని తెలుస్తోంది. ఆదాయ పరిమితి పెంచాలన్న డిమాండ్ మరోవైపు వస్తోంది. ఈ క్రమంలో దీనిని సంస్కరించాలన్న -మిగతా 2 లో



## ఉగాది నుంచి గద్దర్ అవార్డుల పంపిణీ

- సినిమా నిర్మాణంలో ప్రపంచ గమ్యస్థానంగా హైదరాబాద్
- అవార్డుల కమిటీ సమావేశంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క

హైదరాబాద్,

ఈ ఏడాది ఉగాది నుంచి గద్దర్ తెలంగాణ చలనచిత్ర అవార్డులను అందజేయాలని ప్రభుత్వం నిర్ణయించింది, అందుకు తగిన విధంగా కమిటీ సభ్యులు, అధికారులు వేగంగా ఏర్పాట్లు పూర్తి చేసుకోవాలని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు తెలిపారు. -మిగతా 2 లో

## 65 లక్షల మందికి ఆస్తిహక్కు కార్డులు



- వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పంపిణీ
- ఆస్తి హక్కులతో భరోసా వస్తుందన్న ప్రధాని మోడీ

న్యూఢిల్లీ,తరంగాలు

ప్రధాని నరేంద్ర మోడీ శనివారం సుమారు 65 లక్షల ఆస్తి హక్కు కార్డులు పంపిణీ చేశారు. అవి ఆర్థిక కార్యకలాపాలను పెంపొందిస్తాయని, దారిద్య నిర్మూలనకు దోహదం చేస్తాయని ప్రధాని మోడీ ప్రకటించారు. -మిగతా 2 లో

## ఉద్యోగులకు జీతాలు ఇవ్వలేని దుస్థితి

- వీధిలైట్ల నిర్వహణకు నిధుల కొరత
- లోకల్ బాడీలో మాది ఒంటరి పోరాటమే
- రేవంత్ రెడ్డి చెబితే ఢిల్లీ ప్రజలు కాంగ్రెస్‌కు ఓటేస్తారా..
- మెట్రో రెండో దశకు కేంద్ర ప్రభుత్వం సాయం చేస్తుంది
- బిజెపి అధ్యక్షుడు కిషన్ రెడ్డి వెల్లడి

హైదరాబాద్,తరంగాలు

కాంగ్రెస్ ప్రభుత్వం గ్రామాల్లో ఉద్యోగులకు జీతాలు ఇవ్వలేని స్థితిలో ఉందని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి అన్నారు. హైదరాబాద్‌లో మీడియా ప్రతినిధులతో ఇష్టాగోష్ఠిగా మాట్లాడారు. ఏడు నెలలుగా జీహెచ్ఎంసీ -మిగతా 2 లో






## మరోమైలు రాయిని దాటిన ఇస్రో

వికాస్ లిక్విడ్ ఇంజిన్‌ను విజయవంతంగా పునఃప్రారంభించినట్లు వెల్లడి

న్యూఢిల్లీ,

ఇస్రో మరో మైలురాయిని సాధించింది. మహేంద్రగిరిలోని ప్రొపల్షన్ కాంప్లెక్స్‌లోని పరీక్షా కేంద్రంలో వికాస్ లిక్విడ్ ఇంజిన్‌ను విజయవంతంగా పునఃప్రారంభించినట్లు భారత అంతరిక్ష పరిశోధన సంస్థ శనివారం తెలిపింది. ఇస్రో ప్రయోగ వాహకనౌకలకు -మిగతా 2 లో



## 20 నిముషాల్లో ప్రాణాలతో బయటపడ్డా

షేక్ హసీనా బయటపడ్డ ఘటనపై ఆడియో విడుదల

న్యూఢిల్లీ,

బంగ్లాదేశ్ మాజీ ప్రధాని షేక్ హసీనాకు చెందిన ఓ ఆడియో రిలీజైంది. గత ఏడాది ఆగస్టులో ఆమె ప్రాణభయంతో దేశ విడిచి పరారైన -మిగతా 2 లో

## రాష్ట్రవ్యాప్తంగా కొత్త రేషన్ కార్డుల జారీ

- జంటనగరాల్లో చురుకుగా వెరిఫికేషన్ ప్రక్రియ
- కొత్త రేషన్ కార్డు కోసం 83వేల మంది దరఖాస్తు

హైదరాబాద్,తరంగాలు

తెలంగాణ ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా కొత్త రేషన్ కార్డుల జారీ పక్రియను వేగవంతం చేస్తోంది. ఇటీవల కొత్త రేషన్ కార్డుల జారీకి సంబంధించిన మార్గదర్శకాలను ప్రభుత్వం విడుదల చేసిన విషయం తెలిసిందే. ప్రత్యేకంగా హైదరాబాద్ నగరంలో కొత్త రేషన్ కార్డుల పక్రియను మరింత దృష్టిలో పెట్టుకుని, జీహెచ్ఎంసీ అధికారులు రంగంలోకి దిగారు. -మిగతా 2 లో



# బడ్జెట్‌లో కొత్త ఆదాయపన్ను చట్టం

(మొదటి తరువాయి)

ఆలోచనలో కేంద్రం ఉన్నట్లు సమాచారం. ఆదాయం పన్ను చట్టం-1961 స్థానంలో కొత్త ఆదాయం పన్ను చట్టం రానున్నదా..? అంటే అవుననే సమాధానమే వస్తోంది. వచ్చే బడ్జెట్ పార్లమెంట్ సమావేశాల్లో కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్.. 'కొత్త ఆదాయం పన్ను బిల్లును ప్రతిపాదించనున్నారు. ప్రస్తుతం అమలులో ఉన్న ఆదాయం పన్ను చట్టాన్ని సరళతరం చేసి కొత్త చట్టం తీసుకొస్తారు. ఐటీ రిటర్న్ దాఖలు చేసే పేజీల సంఖ్యను సుమారు 60శాతం తగ్గించి, సమగ్ర ఆదాయం పన్ను చట్టం రూపొందిస్తారు. 024 జూలైలో 2024-25 ఆర్థిక సంవత్సర పూర్తిస్థాయి బ్జడెట్ ప్రవేశ పెడుతూ కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్.. ఆరు నెలల్లో పాత ఆదాయం పన్ను చట్టం-1961పై సమగ్రంగా సమీక్షిస్తామని ప్రకటించారు. ఈ నెల 31 నుంచి ప్రారంభమయ్యే బ్జడెట్ పార్లమెంట్ సమావేశాల్లో ఈ బిల్లు ప్రవేశ పెడతారు. కొత్త ఆదాయం పన్ను చట్టం రూపొందిస్తారు తప్ప ప్రస్తుత చట్టానికి సవరణలు కాదని అధికార వర్గాలు తెలిపాయి. ప్రస్తుతం ముసాయిదా బిల్లు కేంద్ర న్యాయశాఖ పరిశీలనలో ఉంది. మలి విడత బ్జడెట్ పార్లమెంట్ సమావేశాల్లో ఈ బిల్లును ప్రవేశ పెడతారని తెలుస్తున్నది.బడ్జెట్ పార్లమెంట్ సమావేశాలు జనవరి 31 నుంచి ఏప్రిల్ నాలుగో తేదీ వరకూ జరుగుతాయి. ఈ నెల 31న పార్లమెంట్ ఉభయ సభలను ఉద్దేశించి రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ప్రసంగించడంతో పార్లమెంట్ బ్జడెట్ సమావేశాలు మొదలవుతాయి. తొలుత జనవరి 31 నుంచి ఫిబ్రవరి 13 వరకూ కొనసాగుతాయి. ఫిబ్రవరి ఒకటో తేదీన కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ 2025-26 సంవత్సరానికి బ్జడెట్ సమర్పిస్తారు. మార్చి 10 నుంచి ఏప్రిల్ నాలుగో తేదీ వరకూ మలి విడుత బ్జడెట్ సమావేశాలు జరుగుతాయి. ఈ బిల్లును పార్లమెంట్ ఉభయ సభలు ఆమోదిస్తే చట్టంగా మారుతుంది.పాత కాలం నాటి ఆదాయం పన్ను చట్టం -1961పై సమీక్షించి సమగ్ర నివేదిక తయారు చేయడానికి కేంద్ర ప్రత్యక్ష పన్నుల బోర్డు (సీబీడీటీ) ఒక అంతర్గత కమిటీ నియమించింది. సంక్షిప్తంగా, స్పష్టంగా తేలిగ్గా అర్థం చేసుకునే విధంగా ప్రతిపాదిత బిల్లు ఉంటుంది. వివాదాలు, వ్యాజ్యాలు తగ్గించడానికి పరిష్కార మార్గాలు ప్రతిపాదిస్తారు. పాత ఆదాయం పన్ను చట్టంలోని వివిధ అంశాలను సమీక్షించేందుకు 22 స్పెషలైజ్డ్ సబ్ కమిటీలు ఏర్పాటు చేశారు. ఇప్పటికే చట్టం సమీక్షించడానికి ప్రజల నుంచి 6500 సూచనలు వచ్చాయి. ప్రస్తుతం చట్టం 298 సెక్షన్లు, 23 చాప్టర్లు కలిగి ఉంది. ప్రత్యక్ష పన్నులకు సంబంధించిన ఆదాయం పన్ను చట్టం-1961లో వ్యక్తిగత ఆదాయం పన్ను, కార్పొరేట్ పన్ను, సెక్యూరిటీ ట్రాన్సాక్షన్ టాక్స్, గిఫ్ట్ టాక్స్, వెల్త్ టాక్స్ వస్తాయి.

# ఉద్యోగులకు జీతాలు ఇవ్వలేని దుస్థితి

(మొదటి తరువాయి)

పరిధిలోని వీధిలైట్ల నిర్వహణకు నిధుల కొరత ఉందన్నారు. మాజీ సీఎం కేసీఆర్ తెలంగాణను అప్పుల రాష్ట్రంగా చేస్తే.. అదే విధానాన్ని కాంగ్రెస్ కొనసాగిస్తోందని విమర్శించారు. చెరువుల కబ్జాను అరికట్టే చట్టం గతంలో కూడా ఉందని.. పాత చట్టానికే కాంగ్రెస్ ప్రభుత్వం హైడ్రా అని పేరు పెట్టిందన్నారు. మెట్రో రెండో దశకు కేంద్ర ప్రభుత్వం సాయం చేస్తుందని.. అది తమ బాధ్యత అని స్పష్టం చేశారు. స్థానిక ఎన్నికల్లో ఓట్లు అడిగే హక్కు ఒక్క భాజపాకు మాత్రమే ఉందని కిషన్ రెడ్డి పేర్కొన్నారు. తెలంగాణలో త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీ పోటీపై కేంద్ర మంత్రి, టీ బీజేపీ చీఫ్ కిషన్ రెడ్డి కీలక ప్రకటన చేశారు. లోకల్ బాడీ ఎన్నికల్లో బీజేపీ ఒంటరిగానే పోటీ చేస్తోందని ఆయన స్పష్టం చేశారు. అలాగే.. తెలంగాణ బీజేపీ అధ్యక్షుడి నియామకంపైన కిషన్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. బీజేపీ అధ్యక్షుడిగా ఎంపిక కావాలంటే తప్పకుండా ఆర్ఎస్ఎస్ బ్యాక్‌గ్రౌండ్ ఉండాల్సిన అవసరం లేదని చెప్పారు. రెండుసార్లు బీజేపీ క్రియాశీలక సభ్యత్వం ఉన్న చాలు లేదా రెండుసార్లు బీజేపీ గుర్తుపై పోటీ చేసినా సరిపోతుందని క్లారిటీ ఇచ్చారు. మేడ్చల్ ఎంపీ ఈటల రాజేందర్ కూడా బీజేపీ అధ్యక్ష రేసులో ఉంటారని కిషన్ రెడ్డి పేర్కొన్నారు. బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడిని అధిష్ఠానమే నిర్ణయిస్తుందని.. హైకమాండ్ డెసిషన్వే ÷నైల్ అని తేల్చి చెప్పారు. కేసీఆర్ తర్వాత బీఆర్ఎస్ అధ్యక్షుడు ఎవరో అందరికి తెలుసని.. అదే బీజేపీ తర్వాత అధ్యక్షుడు ఎవరో బీఆర్ఎస్ చెప్పగలదా అని ప్రశ్నించారు. బీఆర్ఎస్?లో నిర్ణయాలు డైనింగ్ టేబుల్?పై జరుగుతాయని ఎద్దేవా చేసిన కిషన్ రెడ్డి.. బీజేపీలో అలా కాదని అన్నారు. తెలంగాణలో కాంగ్రెస్ ఇచ్చిన ఆరు గ్యారెంటీలు అమలు చేశామని సీఎం రేవంత్ రెడ్డి అబద్దాలు చెబుతున్నాడని.. అసలు రేవంత్ రెడ్డి చెబితే ఢిల్లీ ప్రజలకు కాంగ్రెస్‌కు ఓటేస్తారా అని నిలదీశారు. ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి డిపాజిట్లు కూడా రావని కిషన్ రెడ్డి జోస్యం చెప్పారు. ఉచితాలకు బీజేపీ వ్యతిరేకం కాదని.. కానీ ప్రజలను మోసం చేయకుండా రాష్ట్ర ఆదాయాన్ని దృష్టిలో పెట్టుకుని హామీలు ఇవ్వాలని సూచించారు. అలా కాకుండా అడ్డగోలు హామీలు ఇచ్చి రాష్ట్రాన్ని దివాలా తీయించే పరిస్థితులు తీసుకురావొద్దని సూచించారు. ఇక, నిజామాబాద్?లో కాంగ్రెస్ వల్లే జాతీయ పసుపు బోర్డు ఏర్పాటు అయ్యిందన్న కాంగ్రెస్ నాయకులను ఈడ్చి కొట్టాలని ఘాటు వ్యాఖ్యలు చేశారు కిషన్ రెడ్డి.

# ఉగాది నుంచి గద్దర్ అవార్డుల పంపిణీ

(మొదటి తరువాయి)

శనివారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సచివాలయంలో జరిగిన గద్దర్ అవార్డుల కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. లుగు భాషలో నిర్మించిన ఉత్తమ చిత్రాలను గుర్తించి, ప్రశంసిస్తూ అవార్డులు అందజేయనున్నట్టు తెలిపారు. జాతీయ సమైక్యత, ఐక్యతను పెంపొందించే సాంస్కృతిక, విద్యా, సామాజిక ఔచిత్యం కలిగిన అత్యున్నత సాంకేతిక నైపుణ్యం, మానవతా విలువలతో కూడిన చిత్రాల నిర్మాణాన్ని ప్రోత్సహించాలనే లక్ష్యంతో ఆవార్డులు అందజేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. అవార్డుల కోసం లోగోతో సహా విధి విధానాలు, నియమ, నిబంధనల పై కమిటీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఉపముఖ్యమంత్రి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఈ అవార్డుల కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా నిర్వహించాలని నిర్ణయించినట్లు తెలిపారు. అవార్డుల పంపిణీ కార్యక్రమాన్ని జాతీయస్థాయి కార్యక్రమాల తరహాలో నిర్వహించాలని డిప్యూటీ సీఎం సూచించారు. కల్చరల్ ఐకాన్ గద్దర్ ప్రతిదీ పెంచేలా అవార్డుల లోగోలు రూపొందించాలని డిప్యూటీ సీఎం తెలిపారు. సినిమా నిర్మాణంలో హైదరాబాద్‌ను ప్రపంచ గమ్యస్థానంగా మార్చేందుకు కృషి చేస్తున్నట్లు ఆయన తెలిపారు. గత పది సంవత్సరాలపాటు రాష్టాన్ని పరిపాలించిన వారు చిత్ర పరిశ్రమను నిర్లక్ష్యం చేశారు, అవార్డుల పంపిణీ జరగలేదని తెలిపారు. ఇందిరమ్మ ప్రభుత్వం అధికారంలోకి రాగానే సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో చిత్ర పరిశ్రమ అభివృద్ధికి ప్రభుత్వం అన్ని రకాల చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. రాష్ట్రంలో సినిమాల నిర్మాణాన్ని ప్రోత్సహించే అవార్డులను ప్రతి ఏటా అందజేయాలని నిర్ణయించి గద్దర్ తెలంగాణ సినిమా అవార్డులు ఈ ఉగాది నుంచి ప్రతి సంవత్సరం ఇవన్నట్టు తెలిపారు. ఫీచర్ ఫిల్మ్ లు, బాలల చిత్రాలు, తెలుగు సినిమాపై పుస్తకాలు వంటి వివిధ విభాగాల కింద అవార్డులు ఇవ్వాలని సమావేశంలో నిర్ణయించారు. అవార్డులలో నగదు పురస్కారంతో పాటు ప్రశంసా పత్రం కూడా అందచేస్తారు. గద్దర్ అవార్డుకు సంబంధించి లోగోను కూడా రూపొందించాలని సమావేశంలో నిర్ణయించారు.ఈ సమావేశంలో టీఎఫ్‌డీసీ చైర్మన్ దిల్‌రాజు, ఎండీ డాక్టర్ హరీశ్, ఈడీ కిషోర్‌బాబు, కమిటీ చైర్మన్ బీ నర్సింగ్‌రావు, కమిటీ సభ్యులు జయసుధ, తమ్మారెడ్డి భరద్వాజ్, హరీశ్ శంకర్, వందేమాతరం శ్రీనివాస్, గుమ్మడి వెన్నెల, అల్లాణి శ్రీధర్, వేణు తదితరులు పాల్గొన్నారు.

# 20 నిముషాల్లో ప్రాణాలతో బయటపడ్డా

(మొదటి తరువాయి)

విషయం తెలిసిందే. ప్రస్తుతం ఆమె భారత్‌లో ఆశ్రయం పొందుతున్నారు. అయితే షేక్ హసీనాకు చెందిన అవామీ లీగ్ పార్టీ ఆన్‌లైన్‌లో ఆమె ఆడియోను రిలీజ్ చేసింది. తన ప్రాణాలు కాపాడిన అల్లాకు ఆమె కృతజ్ఞతలు తెలిపింది. రాజకీయ ప్రత్యర్థులు తనను చంపేందుకు కుట్ర పన్నినట్లు ఆమె చెప్పింది. సోదరి రెహానాతో కలిసి ఆగస్టు 5వ తేదీన హసీనా ఢిల్లీకి చేరుకున్న విషయం తెలిసిందే. కేవలం 20 నుంచి 25 నిమిషాల తేడాలోనే ప్రాణాలను దక్కించుకున్నానని, ఆగస్టు 21న జరిగిన సజీవంగా ప్రాణాలతో బయటపడిన ఫీలింగ్ కలుగుతున్నట్లు ఆమె వీడియోలో తెలిపారు. కోటలిపారాలో బాంబు దాడి, ఆగస్టు 5, 2024 అటాక్ నుంచి అల్లా తనను కాపాడినట్లు ఆమె చెప్పారు. బంగ్లా భాషలో ఆమె ఆడియో ఉన్నది. 2004, ఆగస్టు 21వ తేదీన హసీనాపై గ్రేనేడ్ అటాక్ జరిగింది. అప్పుడు ఆమె గాయాలతో బటయపడ్డారు. ఇంకా దేశానికి ఏదో చేయాలని అల్లా ఆశిస్తున్నారని, అందుకే తాను ప్రాణాలతో ఉన్నట్లు ఆమె తెలిపారు.తాను తీవ్రమైన బాధలో ఉన్నట్లు ఆ ఆడియోలో తెలిపారు. తనకు దేశం లేదని, ఇళ్లు లేదని, అన్నింటినీ తగలబెట్టేశారని ఆమె పేర్కొన్నారు.

# రాష్ట్రవ్యాప్తంగా కొత్త రేషన్ కార్డుల జారీ

(మొదటి తరువాయి)

జీహెచ్ఎంసీ కమిషనర్ ఇలంబర్తి నేతృత్వంలో 150 డివిజన్లలో దరఖాస్తుదారుల అర్హతల పరిశీలన ప్రారంభమైంది. జీహెచ్ఎంసీ పరిధిలో రేషన్ కార్డుల వెరిఫికేషన్ కొనసాగుతోంది. కొత్త రేషన్ కార్డు కోసం దరఖాస్తు చేసుకున్న వారి ఇంటికి వెళ్లి ఆదాయం, ఆస్తులు వివరాలు తనిఖీ చేస్తున్నారు. రెవెన్యూ, సివిల్ సప్లై అధికారుల సమన్వయంతో ఫీల్డ్ వెరిఫికేషన్ కొనసాగుతోంది. రెండు లక్షల లోపు ఆదాయం ఉండి, బిలో పావర్టీ లైన్‌కు దిగువన ఉన్న వారు రేషన్ కార్డు అర్హులు అంటున్నారు. సొంత ఇండ్లు, ఆస్తులు ఉండి కూడా రేషన్ కార్డు కోసం అప్లై చేసుకున్న వారి దరఖాస్తులను అధికారులు పరిశీలించడం లేదని అంటున్నారు. గ్రేటర్ వ్యాప్తంగా కొత్త రేషన్ కార్డు కోసం 83 వేల మంది దరఖాస్తు చేసుకున్నట్లు, ఈ నెల 20 వరకు ఫీల్డ్ వెరిఫికేషన్ పూర్తి చేయనున్నట్లు అధికారులు తెలిపారు. ఈ నెల 24వ తేదీ నాటికి అర్హుల ఎంపిక పక్రియను పూర్తిచేయాలని, 25వ తేదీకి ఆయా జిల్లా కలెక్టర్లకు నివేదికను అందజేయాలని జీహెచ్ఎంసీ నిర్ణయించింది. అర్హులుగా గుర్తించిన దరఖాస్తుదారుల వివరాలను ప్రభుత్వం వద్ద ఉన్న డేటాతో సరిచూసి, చివరగా ఈ నెల 26వ తేదీ నుంచి కొత్త రేషన్ కార్డులను జారీ చేయాలని లక్ష్యంగా పెట్టుకుంది.

# కలిసి పనిచేద్దాం

(మొదటి తరువాయి)

ముఖ్యమంత్రితో పాటు ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి డి.శ్రీధర్ బాబు, ఉన్నతాధికారులు ఈ చర్చల్లో పాల్గొన్నారు. తెలంగాణకు పెట్టుబడులకు ఉన్న అపారమైన అవకాశాలను వివరించారు. ప్రధానంగా నగరాలు, పట్టణాల అభివృద్ధి, మౌలిక సదుపాయాలు, నీటి వనరుల నిర్వహణ, నైపుణ్యాల అభివృద్ధి, స్పోర్ట్స్, సెమీ కండక్టర్ల తయారీ, పర్యావరణం, శాస్త్ర సాంకేతిక రంగాలకు ఉన్న అనుకూలతలను వివరించారు. తెలంగాణ ప్రభుత్వానికి సహకారం అందించేందుకు సింగపూర్ మంత్రి గ్రేస్ ఫు హైయిన్ సానుకూలంగా స్పందించారు. తెలంగాణ రైజింగ్ లక్ష్య సాధనలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వంతో భాగస్వామ్యం పంచుకోవాలనే రాష్ట్ర ప్రభుత్వ ఆహ్వానాన్ని పరిశీలిస్తామని హామీ ఇచ్చారు. ప్రధానంగా ఫ్యూచర్ సిటీ, మూసీ పునరుజ్జీవన ప్రాజెక్ట్, నీటి వనరుల నిర్వహణ, తెలంగాణ ఎంచుకున్న సుస్థిర వృద్ధి ప్రణాళికలపై ఎక్కువ ఆసక్తి ప్రదర్శించారు. పలు ప్రాజెక్టుల్లో పరస్పరం కలిసి పని చేసేందుకు అంగీకరించారు. ఉమ్మడిగా చేపట్టాల్సిన ప్రాజెక్టులు, వాటిపై అధ్యయనం చేసేందుకు ప్రత్యేక బృందాలను గుర్తించాలని నిర్ణయించారు. వివిధ రంగాల్లో సింగపూర్ అనుభవాలను పంచుకోవాలని, దేశంలోనే వేగంగా వృద్ధి చెందుతున్న తెలంగాణలో సంయుక్తంగా చేపట్టే ప్రాజెక్టుల కార్యాచరణ వేగవంతం చేయాలని నిర్ణయించారు.

# 65 లక్షల మందికి ఆస్తిహక్కు కార్డులు

(మొదటి తరువాయి)

ప్రధాని మోడీ వీడియో కాన్ఫరెన్సింగ్ ద్వారా లబ్దిదారులు కొంత మందితో మాట్లాడారు. ఈ పథకం రుణాలు, ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు పొందడానికి తోడ్పడుతుందని ఆయన చెప్పారు. పది రాష్ట్రాలు ఛత్తీస్‌గఢ్, గుజరాత్, హిమాచల్ ప్రదేశ్, మధ్య ప్రదేశ్, మహారాష్ట్ర, మిజోరామ్, ఒడిశా, పంజాబ్, రాజస్థాన్, ఉత్తర ప్రదేశ్, రెండు కేంద్ర పాలిత ప్రాంతాలు జమ్మూ కాశ్మీర్, లడఖ్‌లలోని 50 వేల పైచిలుకు గ్రామాల్లో లబ్దిదారులకు ఈ ఆస్తి కార్డులు పంపిణీ చేశారు.'శనివారం 65 లక్షల కార్డుల పంపిణీ దృష్టా గ్రామాల్లోని సుమారు 2.24 కోట్ల మంది లబ్దిదారుల వద్ద ఇప్పుడు స్వమిత్వ ఆస్తి కార్డులు ఉంటాయి' అని ప్రధాని తెలిపారు. 'ఆస్తి హక్కులు ప్రపంచ వ్యాప్తంగా పెద్ద సవాల్. కొన్ని ఏళ్ల క్రితం ఐక్యరాజ్య సమితి (యుఎన్) ఒక సర్వే నిర్వహించింది. పలు దేశాల్లో ఆస్తి హక్కులకు సంబంధించిన చట్టబద్ధ పత్రాలు జనం వద్ద లేవని ఆ సర్వే వెల్లడించింది. దారిద్య్ర నిర్మూలనకు ఆస్తి హక్కులు ముఖ్యం అని యుఎన్ స్పష్టం చేసింది' అని మోడీ తెలియజేశారు. గ్రామాల్లో ఆస్తి ఒక 'వృర్థ మూలధనం' అని, దానితో ప్రజలు ఏమీ చేయలేరని, వారి ఆదాయం పెంపునకు అది తోడ్పడదని ప్రముఖ ఆర్థికవేత్త ఒకరు అభిప్రాయం వ్యక్తం చేశారని ప్రధాని చెప్పారు. 'భారత్‌పై ఈ సవాల్ ప్రభావం పడింది. గ్రామాల్లో ప్రజల వద్ద లక్షలాది రూపాయలు విలువ చేసే ఆస్తి ఉంది, కానీ వారి వద్ద ఆ ఆస్తి పత్రాలు లేవు. వివాదాలు ఉన్నాయి, ఆస్తులు లాక్కున్నారు, తుదకు బ్యాంకులు సైతం దానిపై రుణాలు ఇవ్వడం లేదు' అని ఆయన వివరించారు. 'పూర్వపు ప్రభుత్వాలు దాని గురించి ఏదైనా చేయడానికి చర్యలు తీసుకున్నాయి. కానీ అంతగా ఏదీ జరగలేదు' అని ఆయన చెప్పారు. దళితులు, వెనుకబడిన తరగతులవారు, ఆదివాసీలు దీని వల్ల దారుణంగా నష్టపోయారని మోడీ తెలిపారు. 'చట్టబద్ధమైన ఆస్తి హక్కులు పొందిన తరువాత లక్షలాది మంది ప్రజలు రుణం తీసుకున్నారు. తమ వ్యాపారాలు ప్రారంభించేందుకు వారు ఈ డబ్బు ఉపయోగించు కున్నారు. వారిలో అనేక మంది రైతులు, వారికి ఈ ఆస్తి కార్డులు ఆర్థిక భద్రతకు గ్యారంటీ' అని మోడీ చెప్పారు. స్వమిత్వ, భూ ఆధార్ గ్రామాల అభివృద్ధికి పునాది అవుతాయని కూడా ప్రధాని మోడీ తెలిపారు. కేంద్ర పంచాయతీ రాజ్ శాఖ మంత్రి రాజీవ్ రంజన్ సింగ్ 'లలన్', సహాయ మంత్రి ఎస్‌పి సింగ్ భాఘెల్, కార్యదర్శి వివేక్ భరద్వాజ్ కూడా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. పలువురు సిఎంలు, కేంద్ర మంత్రులు, రాష్ట్ర మంత్రులు వర్చువల్‌గా ఈ కార్యక్రమానికి హాజరయ్యారు.

# మరోమైలు రాయిని దాటిన ఇస్రో

(మొదటి తరువాయి)




లిక్విడ్ స్టేజ్‌లకు శక్తినిచ్చేదే ఈ వికాస్ ఇంజిన్ అని చెప్పింది. ఈ నెల 17న వికాస్ లిక్విడ్ ఇంజిన్‌ను మళ్లీ మండించినట్లు పేర్కొంది. తొలుత ఇంజిన్‌ను 60 సెకన్ల పాటు.. ఆ తర్వాత 120 సెకన్ల పాటు ఆపివేసి.. మళ్లీ ఏడు సెకన్ల పాటు మండించారు. పరీక్ష సమక్షంలో అన్ని పారామితులు సాధారణంగా ఉన్నట్లు తెలిపింది. ఇంజిన్ పనితీరును మరింత మెరుగుపరిచేందుకు అదనపు పరీక్షలు నిర్వహించేందుకు ప్రణాళికలు జరుగుతున్నాయని తెలిపింది. ఇటీవల ఇస్రో నింగిలో రెండు ఉపగ్రహాలను విజయవంతంగా అనుసంధానించి.. అంతరిక్ష చరిత్రలో భారత్ పేరును లిఖించింది. ఇస్రో ప్రతిష్ఠాత్మకంగా స్పేస్ డాకింగ్ ఎక్స్‌పర్‌మెంట్ (స్పేడెక్స్) చేపట్టింది. స్పేడెక్స్ ప్రయోగం విజయవంతమవడం ద్వారా భారత్ చరిత్ర సృష్టించింది. ఉపగ్రహాల డాకింగ్ సామర్థ్యం కలిగిన నాలుగో దేశంగా మన దేశం అవతరించింది. నింగిలో రెండు ఉపగ్రహాలను అనుసంధానం చేసిన భారత్.. అమెరికా, రష్యా, చైనా దేశాల సరసన సగర్వంగా చేరింది.

# ప్రజలను రాబందుల్లా పీక్కుతింటున్న కాంగ్రెస్ నాయకులు

**-రాయిడి రవీందర్ రెడ్డి**



**నర్సంపేట జనవరి 19 తరంగాలు:** అధికారంలోకి వచ్చిన సంవత్సర కాలంగా నర్సంపేట పట్టణ ప్రజలను కాంగ్రెస్ పార్టీ నాయకులు బ్లాక్ మెయిల్ మరియు అరాచకాలతో ప్రజలను ఇబ్బంది పెడుతున్నారని రాష్ట్ర రైతు సమన్వయ సమితి మాజీ డైరెక్టర్ రాయిడి రవీందర్ రెడ్డి అన్నారు. శనివారం పట్టణంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో రవీందర్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన సంవత్సర కాలంగా పట్టణంలోని వ్యాపార, వాణిజ్య సామాన్య ప్రజలను రాబందుల్లా పీక్క తింటున్నారని అధికారాన్ని అడ్డం పెట్టుకొని అడ్డగోలుగా సెటిల్మెంట్లకు పాల్పడుతూ ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తున్నారని వారికి బిఆర్ఎస్ పార్టీ గురించి మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి గురించి మాట్లాడే నైతిక హక్కు ఎక్కడిదని ప్రశ్నించారు. పట్టణానికి చెందిన చోట మోటా కాంగ్రెస్ పార్టీ నాయకులు వ్యాపార వాణిజ్య మరియు సామాన్య ప్రజలను భయ భ్రాంతులకు గురిచేస్తూ అధికారులను అదుపులో పెట్టుకుని ఫిర్యాదులు చేస్తూ సెటిల్మెంట్లకు పాల్పడుతున్నారని పట్టణంలోని మాదన్నపేట రోడ్డు మల్లంపల్లి రోడ్డు ప్రాంతమంతా 111 సర్వే నెంబర్ లో సుమారు 2800 ఎకరాల విస్తీర్ణంలో గత 40 సంవత్సరాల నుండి ప్రజలు ఇండ్లు నిర్మాణం చేసుకొని వాణిజ్య వ్యాపారాలు చేసుకుంటున్నారని వీరికి రక్షణ కల్పించేది పోయి కంచె చేను మేసిన విధంగా ఇటీవల కాలంలో ఏకపక్షంగా ఒక చిరు వ్యాపారి ఇంటి పైన వ్యాపార సంస్థల పైన ఫిర్యాదులు చేసి బ్లాక్ మెయిల్ కు పాల్పడుతున్నారని అన్నారు. అధికార పార్టీ నాయకునిగా చలామణి అవుతున్న ప్రముఖ కాంగ్రెస్ పార్టీ నాయకుడే 2024 25 సంవత్సరంలో మల్లంపల్లి రోడ్డుకు ఏజెన్సీ ప్రాంతమైన రాజుపేట శివారులో 117/1/15 బి లో రెండు ఎకరాల స్థలాన్ని కొనుగోలు చేసి అక్రమంగా వెంచర్ వేసి అమ్మకాలు చేస్తున్నాడని మరి అతనికి ప్రభుత్వ నిబంధనలు వర్తించవా అని ప్రశ్నించారు. ఇటివల కాలంలో అన్ని అనుమతులు తీసుకొని వెంచర్ వేసి ప్లాట్లు క్రయ విక్రయాలు జరిగి సంవత్సరాలు గడిచిన తర్వాత కాంగ్రెస్ అధికారంలోకి రాగానే అధికారులను బెదిరించి వెంచర్ లోపలికి పోకుండా దారి మూసివేసి ట్రెంచ్ తీపియడంలో అంతర్యం ఏమిటని ప్రశ్నించారు. మున్సిపల్ పాలకవర్గ పదవీకాలం కొద్ది రోజుల్లో ముగుస్తుందని తెలిసి పట్టణంలో కొత్తగా నిర్మాణం చేపడుతున్న ఇండ్ల యాజమాన్యాల దగ్గరకు వెళ్లి మున్సిపల్ పర్మిషన్ లేవని గతంలో ఏర్పాటైన వెంచర్ల దగ్గరికి వెళ్లి పర్మిషన్లు లేవని బెదిరింపులకు గురి చేస్తూ వసూళ్లకు పాల్పడుతున్న ఘటనలు నర్సంపేట పట్టణంలో అనేకం ఉన్నాయని ఆరోపించారు. అవసరాల కోసం పొద్దున ఒక పార్టీ సాయంత్రం మరొక పార్టీ మారిన వారు కూడా పిరాయింపుల గురించి మాట్లాడే నైతిక హక్కు ఉందా అని ప్రశ్నించారు. నర్సంపేట పట్టణ అభివృద్ధి కోసం మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి 8 కిలోమీటర్ల మేర సెంట్రల్ లైటింగ్ డివైడర్ల పనులు చేశారని అర్బన్ మిషన్ భగీరథ ప్రాజెక్టు కింద 32 కోట్లతో 40 లక్షల లీటర్ల నీటి సామర్థ్యం గల కొత్త వాటర్ ట్యాంకులో నిర్మాణం చేపట్టారని వరంగల్ రోడ్డు జంక్షన్ మరియు పాకాల రోడ్డు జంక్షన్ అభివృద్ధి చేశారని జిల్లా ఆసుపత్రి, మెడికల్ కళాశాల 18 రకాల ఉచిత టెస్టులకి డయాగ్నిక్ సెంటర్, డయాలసిస్ సెంటర్, బ్లడ్ బ్యాంకు లాంటి ఎన్నో సౌకర్యాలు చేసిన అభివృద్ధి కళ్ళకు కనబడతలేదా అని ప్రశ్నించారు. అభివృద్ధిలో భాగంగా ఆడిటోరియం, వెజ్ నాన్ వెజ్ మార్కెట్ పనులు 90 శాతం నిర్మాణం పూర్తి అయ్యాయని మిగతా పనులు మరియు 24 వార్డుల్లో మిషన్ భగీరథ పనులు జరుగుతున్న క్రమంలో ధ్వంసమైన రోడ్ల నిర్మాణానికి సైడ్ కాలువల నిర్మాణం కోసం టఫ్ అండ్ కో నిధుల నుండి 40 కోట్ల రూపాయలు తీసుకువచ్చిన విషయాన్ని మరిచి ఆ నిధులతోనే ఇప్పుడు నర్సంపేట పట్టణంలో సైడ్ డ్రైనేజీల నిర్మాణం, సిసి రోడ్ల నిర్మాణం జరుగుతుందని చెబితే ఎందుకు జీర్ణించుకోలేకపోతున్నారని ప్రశ్నించారు. వాస్తవాలు ఎప్పటికైనా ప్రజలకు అర్థమవుతాయని మేమే నిధులు పట్టుకొచ్చి పనులు చేపడుతున్నామని గొప్పలు చెప్పడం కాదని మున్సిపల్ పాలకవర్గంలోని పనుల కోసం మాజీ శాసనసభ్యులు తీర్మానాలు పంపిన పనుల్ని ఈరోజు పట్టణంలో పనులు జరుగుతున్నాయని అన్నారు. నాడు పెద్ది సుదర్శన్ రెడ్డి తెచ్చిన 40 కోట్ల నిధులను వేర్వేరు పనులకు కేటాయిస్తూ మేమే నిధులు తీసుకువచ్చామని చెప్పుకోవడం సిగ్గుచేటు అన్నారు. నర్సంపేట పట్టణ అభివృద్ధికి పెద్ది సుదర్శన్ రెడ్డి తెచ్చిన నిధుల కంటే ఒక్క రూపాయి అయినా ఎక్కువ తీసుకువచ్చే దమ్ముందా అని సవాల్ విసిరారు. ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షుడు నాగెల్లి వెంకటనారాయణ, బిఆర్ఎస్ డివిజన్ నాయకులు లెక్కల విద్యాసాగర్ రెడ్డి, బి.ఆర్.టి.యు జిల్లా అధ్యక్షుడు గోనే యువరాజు, క్లస్టర్ బాధ్యులు బండి రమేష్, ప్రధాన కార్యదర్శి వెన్నముద్దల శ్రీధర్ రెడ్డి, యువజన పట్టణ అధ్యక్షుడు రాయిడి దుశ్యాంత్ రెడ్డి, కౌన్సిలర్లు దేవోజు తిరుమల సదానందం, గందె రజిత చంద్రమౌళి, రామసాయం శ్రీదేవి సుధాకర్ రెడ్డి, పట్టణ పార్టీ ప్రచార కార్యదర్శి మండల శ్రీనివాస్, వార్డు అధ్యక్షులు రావుల సతీష్, సంపంగి సాలయ్య, చుక్కా అనిల్, మద్దెల సాంబయ్య, పల్నాటి సాంబయ్య, సందీప్, దొమ్మటి సంతోష్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.

# కబ్జాకు గురికాకుండా కాపాడాలి

**-విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో నిరసన**



**నర్సంపేట జనవరి 19 తరంగాలు:** నర్సంపేట పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల స్థలాన్ని కొంతమంది గుర్తు తెలియని వ్యక్తులు కబ్జా చేసే ప్రయత్నాలు చేస్తున్నారని ప్రభుత్వ స్థలం గురికాకుండా కాపాడాలని విద్యార్థి సంఘాల నాయకులు ఏ బి ఎస్ ఎఫ్ జిల్లా కార్యదర్శి బొట్ల నరేష్, బి.ఆర్.ఎస్ విత్ డివిజన్ నాయకులు సదిరం వినయ్, పి డి ఎస్ యు నాయకులు మహేందర్, ఎం ఎస్ ఎఫ్ నాయకులు, చింతం సిద్ధు, బి ఆర్ ఎస్ వి నల్ల రవీందర్, హేమంత్ లు కోరారు. ఈ సందర్భంగా శనివారం పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల కబ్జాకు గురైన స్థలంలో నిరసన కార్యక్రమం చేపట్టి మాట్లాడారు. ప్రభుత్వడిగ్రీ కళాశాల 18 ఎకరాల విస్తీర్ణంలో ఉందని డివిజన్ లోని ఆయా మండలాల, గ్రామాల నుండి పేద, మధ్యతరగతి విద్యార్థులు నర్సంపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు వచ్చి విద్యాబుద్ధులు నేర్చుకొని ఎంతోమంది ఉన్నత స్థానాలకు ఎదిగారని అన్నారు. ప్రభుత్వ ఆధీనంలో ఉన్న ప్రభుత్వ కళాశాల స్థలాన్ని కొంతమంది గుర్తు తెలియని వ్యక్తులు సంక్రాంతి పండుగ సెలవు దినాలను ఆసరాగా చేసుకొని కబ్జాకు గురి చేసే ప్రయత్నం చేశారని వీరి ఆగడాలను గుర్తించి జిల్లా కలెక్టర్ మరియు రెవెన్యూ అధికారులు వెంటనే స్పందించి ప్రభుత్వ స్థలాన్ని విద్యార్థుల భవిష్యత్తును కాపాడాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. లేనిపక్షంలో విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో భవిష్యత్తులో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడుతామని హెచ్చరించారు. నిరసన కార్యక్రమంలో విద్యార్థి సంఘాల నాయకులు ప్రశాంత్, వినయ్, రంజిత్, ప్రమోద్, రమ్య, శ్రీలేఖ, ప్రసాద్, ఉషా, కిరణ్, రఘు, చిరంజీవి, రవీందర్ మరియు కృష్ణ తోపాటు డిగ్రీ కళాశాల విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# ఖమ్మం విద్యుత్ ఎస్ఇ కి ఆర్టిజన్ జేఏసీ మెమోరాండం

**-20వ తేదీ నుండి నిరాహార దీక్షలు ప్రారంభం**

**-ఆర్టిజన్ల కన్వర్షన్ వెంటనే చేయాలి**



**ఖమ్మం జిల్లా బ్యూరో/జనవరి 18(తరంగాలు) ఖమ్మం :** విద్యుత్ సంస్థలలో అనేక ఏళ్ల తరబడి పని చేస్తున్న సబ్ స్టేషన్ ఆపరేటర్,కంప్యూటర్ ఆపరేటర్లు ను ఆర్టిజన్ అనే పేరుతో సంస్థలో విలీనం చేసుకుని 6సంవత్సరాలు అవుతున్న ఇంతవరకు వారికి ఎలాంటి పూర్తిస్థాయి ఉద్యోగ హక్కులు ఇవ్వలేదన్నారు.ఇకనైనా హక్కులు ఇవ్వాల్సినదిగా కోరుతూ అర్హత బట్టి వివిధ పోస్టులలో కన్వర్షన్ చేయవలసిందిగా కోరుతూ రాష్ట్ర వ్యాప్తము గా ఈ నెల 20 నుండి 24 వరకు ఐదు రోజులు ఎస్ఇ ఆఫీసుల వద్ద రిలే నిరాహార దీక్షలు జరుగనున్నాయి.వీటికి మద్దతు కోరుతూ అధికారులకు కార్మిక నాయకులకు వినతి పత్రాలు అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో భాగంగా ఖమ్మం జిల్లా ఎస్ఈ.సురేందర్, డివిజనల్ ఇంజనీర్లు రామారావు, నాగేశ్వరరావు,ట్రాన్స్కో స్ ఈ వారికి వినతి పత్రంములు ఇవ్వడం జరిగింది.యూనియన్లకు అతీతంగా జరిగే రిలే నిరాహార దీక్ష కార్యక్రమంలో అందరూ పాల్గొనవలసినదిగా జేఏసీ చైర్మన్ గంట శ్రీనివాసరావు పిలుపునివ్వడం జరిగింది.అనేక సంవత్సరాలు తరబడి విద్యుత్ శాఖలో ఎదుగు బోదుగు లేకుండా పనిచేస్తున్న ఆర్టిజన్ కార్మికులకి ఏపీఎస్సీబీ రూల్స్ అమలు చేసి,కన్వర్షన్ చేయాలని సంస్థలో అవకాశం కల్పించాలని దీనికి అందరూ కలిసి రావాలని తెలియజేయడం జరిగింది.ఈ ప్రభుత్వమైన ఆర్టిజన్ ల బాధలు అర్థం చేసుకుని తగు న్యాయం చేయాలని కమిటీ కోరినది.ఈ కార్యక్రమంలో చైర్మన్ గంటా శ్రీనివాసరావు, శ్రీకాంత్,ఎల్.వి కృష్ణారావు, సంధ్య, కైరున్నీస, స్వప్న,నాగలక్ష్మి ,రజిని, హరిత,గ లు పాల్గొన్నారు.వివిధ కార్మిక సంఘ నాయకులైన టీ.శేషగిరి రావు,ఎం.సత్యనారాయణ రెడ్డి,ఎం.ప్రసాద్, ముడిక శ్రీనివాస్, బి.ఉపేందర్, చెన్నారావు తదితరులను కలిసి మద్దతు ఇవ్వవలసినది గా కోరడం జరిగింది.

## జాతీయస్థాయి చిత్రలేఖనం పోటీలో విజేతగా నిలిచిన విద్యార్థికి గ్రామ పెద్దల సమక్షంలో ఘన సన్మానం



**ఖమ్మం జిల్లా బ్యూరో/జనవరి 18(తరంగాలు) ఖమ్మం :** న్యూఢిల్లీ జాతీయస్థాయి యువజనోత్సవాల యూత్ ఫెస్టివల్ డ్రాయింగ్ కాంపిటీషన్లో 2025 జనవరి 12న విజేతగా నిలిచిన శ్రీనాగ వర్షిత్ వీరదాసు కు దమ్మాయిగూడెం గ్రామ పెద్దలు ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు మాజీ సర్పంచ్ ఆలస్యం నాగేశ్వరరావు, మాజీ సరస్వతి విద్యాలయం అధినేత నెల్లూరు ప్రసాదరావు, దొండేటి చలమయ్య, వినుకొండ గోపాల్, వనపర్తి మధు, ఆలేటి మధు, బోడ పట్ల సతీష్, వీరదాసు సాయిలు, చిప్పలపల్లి నవీన్, మాజీ ఉపసర్పంచ్ పోలేపొంగు జయమ్మ, దొండేటి రాజేష్, పోలే పొంగు రాము, వేంపల్లి సైదులు, ఇంకా సాంస్కృతిక కళాకారులు, కొమ్ము రమేష్, పిడియాల రామ్ లక్ష్మణ్, ఖమ్మం పాస్టర్ బొల్లెపోగు ఆదాం, తదితర గ్రామ పెద్దలు శ్రీనాగ వర్షిత్ వీరదాసును ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ యొక్క సన్మాన కార్యక్రమాన్ని, దగ్గరుండి ఘనంగా నిర్వహించిన దమ్మాయిగూడెం గ్రామ పెద్దలకు శ్రీనాగ వర్షిత్, వారి తల్లిదండ్రులు వీరదాసు వెంకటరమణయ్య నాగేంద్ర లు కృతజ్ఞతలు తెలియజేశారు.

## సర్గీయ నందమూరి తారకరామారావు 29వ వర్ధంతి సందర్భంగా అన్నదాన కార్యక్రమం

**-ముఖ్యఅతిథి కూరపాటి వెంకటేశ్వర్లు**



**ఖమ్మం జిల్లా బ్యూరో/జనవరి 18(తరంగాలు)** ఖమ్మం : మూడవ పట్టణం హర్కార బావి సెంటర్ లో సర్గీయ నందమూరి తారకరామారావు 29వ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముఖ్యఅతిథిగా కూరపాటి వెంకటేశ్వర్లు పాల్గొని సర్గీయ నందమూరి తారకరామారావు ఫోటోకి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో గుత్త సీతయ్య,మాజి మున్సిపల్ కౌన్సిలర్ పెనుగొండ ఉపేందర్ రావు,కందిబండ నరసింహారావు,బాతురాజు కనకయ్య,ఎస్ వి రమణ,సోమిశెట్టి వేంకటేశ్వర్లు,పులకల వీరయ్య, పులకల వెంకన్న,సన్నె అనిల్,మల్లికార్జున్,ఆలస్యం రంగయ్య,పెనుగొండ హర్ష,వాడే పల్లి బిక్షపతి,కొమ్మెజు శ్రీనివాసరావు,గండమళ్ళ సుధాకర్,రత్న చారి,డాక్టర్ చిన్ని,యాకయ్య,వీరి తదితరులు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే కడియం శ్రీహరి



**జఫర్గఢ్ ప్రతినిధి, జనవరి 18,(తరంగాలు):** మండలంలోని తమ్మడపల్లి (ఐ) గ్రామానికి చెందిన మాజీ మిలిటెంట్ మాజీ గ్రామ శాఖ అధ్యక్షుడు రడపాక యాదగిరి అనారోగ్యంతో మరణించడంతో అయన భౌతికకాయనికి మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి పూల మాల వేసి నివాళులు అర్పించారు. వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. అయన పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. చిరకాల మిత్రుడు యాదగిరిని కోల్పోవడం చాలా బాధాకరమని, ఆయన గ్రామానికి చేసిన సేవలు మరువలేనివని అన్నారు. ఎమ్మెల్యే వెంట జిల్లా నాయకులు సుధాకర్ బాబు స్థానిక ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

తరంగాలు Tharangalu Daily News Paper RNI . TELTEL / 2022 / 83463

## నేడు హుజూర్ నగర్ నియోజకవర్గంలో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పర్యటన



**సూర్యాపేట స్టాఫ్ రిపోర్టర్, జనవరి 18,తరంగాలు**

ఆదివారం హుజూర్ నగర్ నిదఃశయోజకవర్గంలో రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖమంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పర్యటించనున్నారు. మొదటగా రాష్ట్ర వక్ఫ్ బోర్డ్ చైర్మన్ సయ్యద్ అజ్మతుల్లా హుస్సేన్ తో కలసి జానపహాడ్ దర్గాను సందర్శించి అనంతరం ఉర్సు ఏర్పాట్లు పర్యవేక్షణ చేయనున్నారు. అనంతరం జానపహాడ్ ఎత్తిపోతల పథకంతో పాటు హుజుర్నగర్ నియోజకవర్గ పరిధిలోని ఎత్తిపోతల పథకాలపై నీటిపారుదల అధికారులతో సమీక్ష జరుపుతారు. హుజుర్నగర్ మండలం లింగగిరి నుండి గరిడేపల్లి మండలం కల్మలచెరువు వరకు 26 కోట్లతో నిర్మించ తలపెట్టిన డబుల్ రోడ్ నిర్మాణపు పనులకు శంకుస్థాపన చేయనున్నారు.23 కోట్ల అంచనా వ్యయంతో నిర్మించ తలపెట్టిన అమరవరం-అలింగాపురం డబుల్ రోడ్ నిర్మాణపు పనులకు శంకుస్థాపన చేస్తారు.10 కోట్ల అంచనా వ్యయంతో నిర్మించ తలపెట్టిన చౌటపల్లి-మెళ్ళచేరువు డబుల్ రోడ్ నిర్మాణపు పనులకు చౌటపల్లిలో,6.30 కోట్లతో కోదాడ-మెళ్ళచేరువు మార్గం మధ్యలోనీ కందిబండ వద్ద పునర్ నిర్మించనున్న బ్రిడ్జి పనులకు శంకుస్థాపన మంత్రి ఉత్తమ కుమార్ రెడ్డి చేయనున్నారు.

## ఎం ఆర్ పి ఎస్ మఠంపల్లి గ్రామ కమిటీ ఎన్నిక



**మఠంపల్లి, జనవరి 18,తరంగాలు**

సూర్యాపేట జిల్లా మఠంపల్లి గ్రామ కమిటీ ఎన్నిక మండల అధ్యక్షులు ఇరుగు ప్రభు ఆధ్వర్యంలో శనివారం జరిగింది. గ్రామ శాఖ గా అధ్యక్షుడు కురాకుల సైదులు, ఉపాధ్యక్షుడుఆరాల అంజి,అధికార ప్రతినిధి దైదా శౌరి, ప్రధానకార్యదర్శి :పల్లెపంగురాధాకృష్ణ,కార్యదర్శిమంగలపల్లి సుధాకర్,సహాయక కార్యదర్శి తుపాకుల శ్రీను,సంస్కృత కార్యదర్శి ఆరాల జోజి,ప్రచార కార్యదర్శి విజయ్,మంగళంపల్లి ఏసుబాబు ఈయొక్క సభ్యులను ఎన్నుకోవడం జరిగింది. గౌరవసలహాదారులు గా ధైదా రాయేలు, ఆరాల సైదులుని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమంలో ఎం ఆర్ పి ఎస్ సంస్కృత మండల అద్యక్షుడు సత్తరపు శివ, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ కురాకుల నర్సయ్య,ఎం ఆర్ పి ఎస్ సీనియర్ నాయకులు కొమ్ము సైదులు ,కొత్తపల్లి కృపానందం,వస్కుల జయరాజు ఆరాల నాగరాజు, కస్తాల మట్టయ్య,ఆరాల వీరాస్వామి, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ఖమ్మం ప్రెస్ క్లబ్ కు నూతన హంగులు



**ఖమ్మం జిల్లా బ్యూరో/జనవరి18 (తరంగాలు)**

ఖమ్మం : ఖమ్మం ప్రెస్ క్లబ్ నూతన హంగులతో కొత్తదనాన్ని రూపుదిద్దుకోనుంది.జర్నలిస్టులు దేవాలయంగా భావించే ఖమ్మం ప్రెస్ క్లబ్ నూతన హంగులు సంతరించుకుంటున్నాయి. ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గుద్దేటి రమేష్ బాబు తన సొంత ఖర్చులతో రంగులు వేయిస్తున్నారు.ఈ కొత్త సంవత్సరం ప్రెస్ క్లబ్ నూతన ఉత్సాహంతో శోభయమానంగా సంతరించుకుంటుంది.ప్రెస్ క్లబ్ కు వచ్చే బాధితులకు ఆహ్లాదకర వాతావరణాన్ని తలపించే విధంగా కొత్త రూపు తీర్చిదిద్దుకుంటుంది.శిధిలావస్థలో ఉన్న నాటి గుర్తులను చెరుపేస్తూ.. నూతన హంగులతో సరికొత్త రంగులతో మెరిసిపోనుంది.

## మృతుడి కుటుంబానికి పరామర్శ,ఆర్థిక సహాయం

**-పాక్స్ చైర్మన్ తీగల కరుణాకర్ రావు**



**జఫర్గడ్ ప్రతినిధి, జనవరి 18,(తరంగాలు):**

మండలంలోని ఓబులపూర్ గ్రామానికి చెందిన కందిక ఎల్లమ్మ అనారోగ్యంతో మృతి చెందింది. విషయం తెలుసుకున్న పాక్స్ చైర్మన్ తీగల కరుణాకర్ రావు మృతురాలి భౌతిక దేహాన్ని సందర్శించి,పూల మాలవేసి నివాళులర్పించారు. అనంతరం బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి, రూ. 5వేలు ఆర్థిక సాయం అందజేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ గ్రామ పార్టీ అధ్యక్షులు, మాజీ ఎంపీటీసీ,మాజీ వార్డు మెంబర్లు, గ్రామ పెద్దలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, యూత్ సభ్యులు గ్రామ ప్రజలు,తదితరులు పాల్గొన్నారు.

# ఎన్టీఆర్ కు భారతరత్న ఇవ్వాలి





**-టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు బండి పుల్లయ్య డిమాండ్**

**కేసముద్రం,జనవరి 18, (తరంగాలు)**

తెలుగు జాతి ప్రతిష్టను ప్రపంచ స్థాయికి చాటి చెప్పిన మహానేత ఎన్టీఆర్ అని,ఆయనకు కేంద్ర ప్రభుత్వం భారతరత్న బిరుదు ఇచ్చి గౌరవించాలని తెలంగాణ తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు,మాజీ శాసనసభ్యులు బండి పుల్లయ్య డిమాండ్ చేశారు.తెలుగుదేశం వ్యవస్థాపకులు,దివంగత మాజీ ముఖ్యమంత్రి ఎన్టీఆర్ 29వ వర్ధంతి సందర్భంగా ఆదివారం మహబూబాబాద్ పార్లమెంటు పరిధిలోని కేసముద్రం గ్రామం లోని ఎన్టీఆర్ విగ్రహానికి రాష్ట్ర కార్యదర్శి ఎండి ఇమామ్ తో కలసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా బండి పుల్లయ్య మాట్లాడుతూ యుగపురుషుడు,విశ్వవిఖ్యాత నటసార్వభౌముడు అన్న నందమూరి తారక రామారావు అని, ఎన్టీఆర్ అనేది ఒక పేరు కాదు.. ప్రభంజనం అని, కొనియాడారు.తెలుగువాడి విశ్వరూపం వెండితెరపై రారాజుగా వెలుగొందీ రాజకీయాల్లో మహానాయకుడిగా రాణించారని అన్నారు. తెలుగుదనానికి ప్రతిరూపంగా నిలిచి, తెలుగుజాతి ఆత్మగౌరవం,సామాజిక న్యాయం, ప్రజాసంక్షేమం అనే సిద్ధాంతాలపై తెలుగుదేశం పార్టీ నిర్మితమైందని, సమాజమే దేవాలయం- ప్రజలే దేవుళ్లని ఎన్టీఆర్ నినదించి కోట్లాది మంది హృదయాల్లో కొలువైన మహానేతక ఎన్ టి ఆర్ అన్యారు. కేంద్ర ప్రభుత్వం భారతరత్న ఇచ్చి గౌరవించాలని ఆయన డిమాండ్ చేశారు.

### ఎన్టీఆర్ యుగపురుషుడు

**-మాజీ సర్పంచ్ సట్ల నరసయ్య**

తెలుగుజాతి ఖ్యాతిని ఖండాంతరాలు వ్యాప్తి చేసిన వ్యక్తి,రాజకీయాలలో ఒక నూతన ఉరవడిని సృష్టించి తెలుగు ప్రజల అభిమాన నాయకుడు నందమూరి తారక రామారావు అని కేసముద్రం విలేజ్ సర్పంచ్ సట్ల నరసయ్య అన్నారు. ఎన్టీఆర్ వర్ధంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలవేసి నివాళు లర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్టీఆర్ నటుడు గానే కాకుండా రాజకీయాలలో కూడా తన చెరగని ముద్ర వేశారని ఈ సందర్భంగా కొనియాడారు. ఈ కార్యక్రమంలో కదిర సోమయ్య, బుల్లోజు రామ్మోహన్ ,మడుపు వెంకటాచారి ,గుండు విజయ్, కమటం సత్తయ్య ,ముదుసుల ఐలయ్య తదితరులు పాల్గొన్నారు.

## పాల్వంచ మండలంలో విస్తృతంగా పర్యటించిన కోత్వాల

**-జగన్నాధపురం లో నెట్ సెంటర్ ప్రారంభించిన కొత్వాల**



**ఖమ్మం జిల్లా బ్యూరో/జనవరి 18(తరంగాలు)**

పాల్వంచ మండలం పరిధిలోని పలు గ్రామాల్లో శనివారం రాష్ట్ర మార్కెఫెడ్ డైరెక్టర్,డిసీఎంఎస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు విస్తృతంగా పర్యటించారు. బసవతారకం కాలనీ లో జరుగుతున్న ఇందిరమ్మ ఇంటింటి సర్వేలో పాల్గొని,సర్వే ప్రక్రియను పరిశీలించారు.జగన్నాధపురం లో పెద్దమ్మతల్లి నెట్ సెంటర్ ను ప్రారంభించారు. కేశవపురం కాంగ్రెస్ నాయకులు గంధం సతీష్ ఇటీవల అనారోగ్యంతో ఉండగా, కొత్వాల స్వగృహంలో పరామర్శించారు.ఈ కార్యక్రమాల్లో తహసీల్దార్ జి.వివేక్,మండల అభివృద్ధి అధికారి కె.విజయభాస్కర్ రెడ్డి,ఏపిఎం యెన్.రాంబాబు, పంచాయతీ కార్యదర్శి అజ్మీరా రాంబాబు,మండల కాంగ్రెస్ అధ్యక్షులు కోండం వెంకన్న,కాంగ్రెస్ నాయకులు పైడిపల్లి మహేష్,కోండం పుల్లయ్య,దుర్గాల నర్సింహారావు,గంధం నర్సింహారావు, కందుకూరి రాము,గంధం సతీష్,కాపర్తి వెంకటాచారి,శ్రీలత రెడ్డి,బ్రహ్మాచారీ, పులి సత్యనారాయణ, కామచారి,అజిత్ తదితరులు పాల్గొన్నారు.

## గౌడ సంఘం ఆధ్వర్యంలో ఆర్థిక సాయం



**తరంగాలు/సంగెం**

మండలంలోని పల్లార్ గూడ గ్రామానికి చెందిన గౌడ సంఘం నాయకుడు రేషన్ షాప్ డీలర్ కక్కెర్ల సమ్మయ్య ఇటీవల మృతి చెందగా ఆ గ్రామానికి చెందిన గౌడ సంఘం నాయకులు 10000 రూపాయలు మృతుని కుటుంబ సభ్యులకు అందజేశారు. మృతుడు గౌడ సంఘానికి ఎంతో కృషి చేశారని ఈ సందర్భంగా గౌడ సంఘం నాయకులు గుర్తు చేశారు. ఆర్థిక సాయం చేసిన వారిలో సంఘం అధ్యక్షులు కక్కెర్ల కుమారస్వామి, ఉపాధ్యక్షులు బొమ్మ దామోదర్, మాజీ అధ్యక్షులు బొమ్మ కొటేషం, కార్యదర్శి జూలూరి అశోక్, డైరెక్టర్లు చీకటి కృష్ణ, బొల్లి కొండ శివ, కక్కెర్ల సదానందం, బొమ్మ సాంబయ్య తదితరులు ఉన్నారు.

## సిసి రోడ్ పనులు ప్రారంభం



**జఫర్గడ్ ప్రతినిధి,జనవరి 18,(తరంగాలు) :**

మండలం లోని తమ్మడపల్లి జి గ్రామంలో నక్క సోమయ్య ఇంటి నుండి చిక్కుడు కోమల ఇంటి వరకు స్థానిక శాసన సభ్యులు కడియం శ్రీహరి ద్వారా రూ 5లక్షల వ్యయంతో మంజూరు అయిన సీసీ రోడ్ నిర్మాణ పనులను శనివారం కూరపాటి విజయ్ ఆధ్వర్యంలో ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో స్టేషన్ ఘనపూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ గుజ్జరి రాజు, మాజీ వైస్ చైర్మన్ మారపల్లి ప్రభాకర్, మాజీ ఎంపీటీసీ చిలువేరు శివయ్య,గద్ద కొమురయ్య,లోకిని సాయిలు,దాసరి నాగరాజు, చిలువేరు మల్లయ్య, మ్య పాషా,నక్క సోమయ్య, సింగరవేని నాగరాజు, కొంతం నగేష్,కూరపాటి ఎల్లయ్య, శాగ రాజు , మాచర్ల యాదగిరి, నక్క నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన లబ్ధిదారులకు చెందాలి..

**-సిపిఎం కేసముద్రం మండల కార్యదర్శి గొడిశాల వెంకన్న**



**కేసముద్రం,జనవరి 18, (తరంగాలు)**

గ్రామాల్లో అర్హులైన లబ్ధిదారులకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందాలని సిపిఎం కేసముద్రం మండల కార్యదర్శి గొడిశాల వెంకన్న రాష్ట్ర ప్రభుత్వాన్ని కి విజ్ఞప్తి చేసినారు. శనివారం రోజున అన్నారం గ్రామ సిపిఎం పార్టీ శాఖ కార్యదర్శి బండి దర్గయ్య ఆధ్వర్యంలో కేసముద్రం ఎంపీడీవో క్రాంతి కి పై విషయ నివేదనపై వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఎన్నికల వాగ్దానాలు గాలివాటకు నినాదాలుగా మారకుండా ఉండాలంటే ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన లబ్ధిదారుల ప్రతి గడపకు చేరడం ద్వారనే ప్రభుత్వం మనగడ ఆధారపడి ఉంటుందని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం సీనియర్ నాయకులు చాగంటి కిషన్, సూర్ణపు ఉప్పలయ్య తదితరులు పాల్గొన్నారు.

# డప్పుతో దరువు వేద్దాం... హక్కులను సాధిద్దాం...

**-హలో మాదిగ చలో హైదరాబాద్...**

**-లక్ష డబ్బులు... వేయి గొంతులు సభకు తరలిరావాలి...**

**-ఎం జె ఎఫ్ రాష్ట్ర నాయకులు పడిశాల రఘు...**



**మఠంపల్లి, జనవరి 18,తరంగాలు**

హైదరాబాదులో ఫిబ్రవరి 7వ తారీకున లక్ష డప్పులు వెయ్యి గొంతుల సభకు ఎం జె ఎఫ్ సూర్యాపేట జిల్లా తరపున పూర్తి మద్దతును ప్రకటిస్తుందని ఎం జె ఎఫ్ రాష్ట్ర నాయకులు పడిశాల రఘు అన్నారు.శనివారం మఠంపల్లి లో జరిగిన మీడియా సమావేశంలో ఆయన పాల్గొన్నారు.లక్ష డప్పులు వేల గొంతుల మహా ప్రదర్శన కు రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న మాదిగ జర్నలిస్టు తరలిరావాలని ఆయన అన్నారు.ఈ నేపథ్యంలోనే వర్గీకరణ సాధకుడైన మంద కృష్ణన్న నాయకత్వంలో దండోరా సమాన హక్కుల కొరకు పయనమై మానవ హక్కుల దండోరా వేసింది. సమాజానికి మేల్కొలు పైన డప్పు మాదిగ అస్థిత్వ దరువులను మోగించింది. వర్గీకరణ సాధన త్వరిత గతిన అమలుజేయాలనే ఫిబ్రవరి 7న హైదరాబాద్ నగరం నడిబొడ్డున నిర్వహిస్తున్న లక్ష డప్పులు-వేల గొంతులై కార్యక్రమం విజయవంతం చేయాలన్నారు.ఆయన వెంట ఎం జె ఫ్ సూర్యాపేట జిల్లా అధికార ప్రతినిధి దేవపంగు బాబు, జిల్లా సంయుక్త కార్యదర్శి కొమ్ము మహేష్, మండల నాయకులు పల్లె సుధాకర్, చిలక సైదులు, దేవపంగు మంగయ్య తదితరులు ఉన్నారు.

# ప్రజాసేవలో ఎమ్మెల్యే మురళి నాయక్ భేష్..

**-ఎమ్మెల్యే మురళి నాయక్ పై ప్రశంసల జల్లు**




**మహబూబాబాద్ బ్యూరో, జనవరి 18, ( తరంగాలు)**

సచివాలయం ఎదురుగా రాజీవ్ గాంధీ విగ్రహం వద్ద విద్యుత్ శాఖలో జూనియర్ అసిస్టెంట్, కంప్యూటర్ ఆపరేటర్లకు నియామక కార్యక్రమంలో పాల్గొన్న మహబూబాబాద్ ఎమ్మెల్యే డా"మురళి నాయక్,ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా డిప్యూటీ సిఎం బట్టి విక్రమార్క గారు,వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు హర్కర వేణుగోపాల్, ఎమ్మెల్యే డా"భూక్యా మురళి నాయక్,మినిమం వేజెస్ అడ్వైజరీ బోర్డ్ చైర్మన్ జనక్ ప్రసాద్ పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఎమ్మెల్యే డా" భూక్యా మురళి నాయక్ నీ శాలువాతో సత్కరించి జ్ఞాపికను బహుమతిగా ఇచ్చి ఎమ్మెల్యే గారిని ఉద్దేశించి మాట్లాడుతూ మహబూబాద్ నియోజకవర్గం లో అనునిత్యం ప్రజా సేవకై అంకితమైన మహబూబాద్ ఎమ్మెల్యే మురళి నాయక్ పట్ల రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ప్రశంసల జల్లు కురిపించారు...ఇదే రీతిలో మహబూబాబాద్ నియోజకవర్గ అభివృద్ధిలో తనదైన ముద్రవేయాలని నియోజకవర్గ అభివృద్ధికై పాటుపడుతున్న ఎమ్మెల్యే మురళి నాయక్ కి తన వంతు సహాయ సాకారాలు అందించడానికి నా వంతు కృషి చేస్తానని ఎమ్మెల్యే కి భరోసా ఇచ్చారు.

# బీసీ రాజ్యాధికార సమితి నల్లగొండ జిల్లా కమిటీ నియామకం....

**పత్రాలను అందజేసిన బీసీ రాజ్యాధికార సమితి తెలంగాణ రాష్ట్ర ఉమ్మడి నల్లగొండ జిల్లా కన్వీనర్ లింగంపల్లి చిరంజీవి**



**మిర్యాలగూడ ఆర్సీ జనవరి 18(తరంగాలు)**

మిర్యాలగూడ పట్టణంలోని బీసీ భవన్ లో శనివారం ఉమ్మడి నల్లగొండ జిల్లా కన్వీనర్ లింగంపల్లి చిరంజీవి ఆధ్వర్యంలో రాష్ట్ర కార్యదర్శి దాసరాజు జయరాజు ల ఇరువురి చేతులు మీదుగా నల్లగొండ జిల్లా మహిళా విభాగం అధ్యక్షురాలుగా కొమ్మరాజు నాగమణి, నల్లగొండ జిల్లా కార్యదర్శి చెవల వెంకటేశ్వర్లు, మిర్యాలగూడ పట్టణ కార్యదర్శిగా నక్క వెంకన్న లను అధికారికంగా నియమించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జరగబోయే స్థానిక ఎన్నికలలో బీసీలకు రాజ్యాంగపరంగా 42 శాతం పోటీ చేసే అవకాశం కల్పించాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేయడం జరిగింది. ఈ రిజర్వేషన్ల ద్వారా స్థానిక ఎన్నికల్లో పోటీ చేసే బిసి అభ్యర్థులకు మా బీసీ రాజ్యాధికార సమితి నుండి పూర్తి సంపూర్ణ మద్దతు ద్వారా వాళ్లని గెలిపించుట కొరకు మా సహాయ సహకారాలు అందిస్తామని తెలియజేస్తూ. బీసీలంతా ఇకనైనా మేలుకొని స్థానిక ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థుల విజయాల కొరకు జనాల్లోకి వచ్చి వారి విజయానికి సహకరించవలసిందిగా విజ్ఞప్తి చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి దాసరాజు జయరాజు కొమ్మరాజు నాగమణి వెంకటేశ్వర్లు నక్క వెంకన్న బంటు దుర్గయ్య తదితరులు పాల్గొన్నారు

# నా భూమి నా ఇష్టం అక్కడే పెడతా కావాలంటే కులం పెద్దలతో ఫిర్యాదు అయితావా? నాయకులకు,చెప్పుకో పో...

**హలవ తండా కు ఎర్ర నాగుల రవి వార్నింగ్**



**పాలేరు.ఆర్సి.18 జనవరి (తరంగాలు),**

ఖమ్మం జిల్లా పాలేరు నియోజకవర్గం లోని తిరుమలాయపాలెం మండలం, మంగళ తండ సోలిపురం గ్రామపంచాయతీ, ఎర్ర నాగుల రవి , కొట్యా నా భూమి, నా పంట , అంతా నా ఇష్టం, ఇక్కడ్నే పెడతా.. కావాలంటే తండ గ్రామస్తులకు చెప్పుకుంటావా అధికారులకు చెప్పుకో పో.అంటూ గ్రామస్తులను వీధి రౌడీలా భయపెడుతున్న ఓ రైతు ఎర్ర నాగుల రవి. తన భూమి హలవ తండా కు ఆనుకొని ఉండడంతో తండాలో ఉన్న గొడ్డు గోదా .పక్కన నుండి పోయిన సహించేటోడు కాదు, ఇలా చేస్తున్నావ్ ఏంది అని ఎవరన్నా అడిగితే, వారిపై బూతులతో ఘర్షణకు దిగేవాడు, అంతా నా ఇష్టం నాకు నచ్చినట్టు నేను చేసుకుంటా ఎవరితో ఏం మాట్లాడుతాడు ఆ రైతుకే తెలియదు, కోళ్లు కుక్కలు, ఆవులు గేదెలు గొర్రెలు ఆ దారి గుండా పోతుంటే, ఎవరు రావద్దు అంటూ వారిపై ఘర్షణకు దిగటం, ఒకనాడు ఆ గ్రామస్తులను ఏం చేయాలని ఆలోచిస్తూ ఒక ఉపాయం ఎంచుకున్నాడు అతను , గ్రామస్తులను బాదా పెట్టాలి అన్నది కాదు, ఆలోచన, వారి పశువులపై పక్షులపై కన్నేసిన అతను, కలుపు మందు తో వడ్ల గింజల్లో కలిపి పశువులను పక్షులను బలి తీసుకున్నాడు, అందులో అనుకోకుండా ఆ గింజలని కోళ్లు మాత్రమే తినటం వల్ల రోజుకో పదిహేను , ఇరవై చొప్పున, వారానికి రెండు వందల కోళ్లు పైగా చనిపోవడం మొదలయ్యాయి, ఎలా చనిపోతున్నాయని తెలుసుకున్న గ్రామస్తులు, హాలవత్ బిక్యా, బుడియా , బద్రు, మధు, కనిపెట్టిన పెద్దమనుషులు, అతనిని అడగగా ఏం చేసుకుంటావో ,చేసుకో పో, కోళ్లు మాత్రమే కాదు, నా భూమిలోకి ఎవరు వచ్చినా వదలను, అంటూ హెచ్చరించిన ఎర్ర నాగుల రవి, పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది,

# ఎన్నికల ముందు కాంగ్రెస్ ఇచ్చిన హామీలను అమలు చేయాలి

**జి.ఎం.పి.ఎస్ జిల్లా అధ్యక్షులు పయ్యావుల మల్లయ్య.**



**మహబూబాబాద్ బ్యూరో జనవరి 18 (తరంగాలు)**

ప్రభుత్వం గొల్ల కురుమలకు ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని గొర్రెలు మేకల పెంపకం దారుల సంఘం మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు పయ్యావుల మల్లయ్య ప్రభుత్వాన్ని శనివారం చిన్నగూడూర్ మండల కేంద్రంలో జిఎంపిఎస్ మహబూబాబాద్ జిల్లా నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరించిన మండల వెటర్నరీ డాక్టర్ రామ్ చందర్, ఉద్యమకారులు చిత్తారి సోమన్న, జి ఎం పీ ఎస్ జిల్లా అధ్యక్షులు పయ్యావుల మల్లయ్య,లచేతుల మీదుగా ఆవిష్కరించడం జరిగింది. అనంతరం వారు మాట్లాడుతూ, ప్రభుత్వం నుంచి వచ్చే అన్ని సంక్షేమ పథకాలను గొర్రెల పెంపకం దారులు ఉపయోగించుకోవాలని వారు కోరారు. గొర్రెల పెంపకం దారుల హక్కుల సాధనకై కలిసికట్టుగా ఐక్యంగా పోరాటం చేయాల్సిన అవసరం ఉందని వారు ఈ సందర్భంగా ఎన్నికల ముందు గొర్రెల పెంపకం దారులకు రెండు లక్షల రూపాయలతో గొర్రెల కొనుగోలుకు నగదు బదిలీ చేస్తామని ప్రభుత్వం హామీ ఇచ్చి విస్మరించిందని, గత ప్రభుత్వ మాదిరిగానే ఈ ప్రభుత్వం కూడా గొల్ల కురుమలను కు అన్యాయం చేస్తుందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని ఈ సందర్భంగా వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జీఎంపీఎస్ మండల నాయకులు బొమ్మలింగమూర్తి, సొసైటీ అధ్యక్ష కార్యదర్శులు చిత్తారి వెంకన్న, దోమల లింగయ్య, బొల్లు వెంకన్న, కొమ్ము మల్లయ్య, చిత్తారి వీరన్న, మురారి సురేష్, కొమ్ము కృష్ణ, కొంపెల్లి రామ్మూర్తి, చిత్తారి రవి, కొమ్ము ఉపేందర్, శంకర్ రమేష్, అనిల్ ,రాకేష్ ,కొమ్ము లక్ష్మీనరసు, చిత్తారి సైజాన్ ,దోమల లింగన్న, మురారి కృష్ణ, చిత్తారి వెంకటేష్, వల్లపు ఎల్లయ్య ,దోమల మదర్, సందీప్ తదితరులు పాల్గొన్నారు.

# క్రొత్త మున్సిపాలిటీగా మారిన ఎదులాపురం గ్రామం

**-హర్షం వ్యక్తం చేసిన జిల్లా నాయకులు అజ్మీర అశోక్ నాయక్**



**ఖమ్మం జిల్లా బ్యూరో/జనవరి 18(తరంగాలు)**

ఖమ్మం : పాలేరు నియోజకవర్గంలోని ఖమ్మం రూరల్ మండలం ఏదులాపురం కేంద్రంగా కొత్త మున్సిపాలిటీగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం శుక్రవారం రాజపత్రాన్ని విడుదల చేసింది. ఖమ్మానికి అతి సమీపంలో ఉన్న పాలేరులో ఇంత కాలం మున్సిపాలిటీ లేదు. ఖమ్మంకు దగ్గరగా ఉండటంతో ఈ ప్రాంతంలో వెంచర్లు వెలసి నూతన ఇండ్లు నిర్మితమయ్యాయి.వాటిలో మౌలికవసతుల కల్పన పంచాయతీలకు పెద్ద తలనొప్పిగా మారింది.మున్సిపాలిటీ ఏర్పడితే బడ్జెట్ పెరిగి కాలనీలో ఉన్న సమస్యలను పరిష్కరించే అవకాశం ఉండనుంది,మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి నిర్ణయంపై మున్సిపాలిటీలోని ప్రజలు సైతం ఆనందం వ్యక్తం చేస్తున్నట్లు తెలిపారు.మున్సిపాలిటీ నుంచి వచ్చే నిధుల ద్వారా అభివృద్ధి జోడెద్దుల గుర్రంలా పరిగెడుతుందన్న ఆశాభావాన్ని వ్యక్తం చేశారు.ప్రభుత్వం విడుదల చేసిన గెజిట్ ప్రకారం త్వరితగతిన మున్సిపాలిటీ ఏర్పాటు చేసి కార్యాలయాన్ని నిర్మించాల్సిందిగా అధికారులను కోరారు.ఇంత గొప్ప నిర్ణయం తీసుకున్న మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి రాష్ట్ర ప్రభుత్వానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# స్పెషల్ డ్రైవ్ లో భాగంగా గుడుంబా కేంద్రాలపై దాడులు




**కేసముద్రం, జనవరి 18, (తరంగాలు)**

గుడుంబాను నిర్మూలించేందుకు ఎక్సైజ్ స్పెషల్ డ్రైవ్ లో భాగంగా గూడూరు ఎక్సైజ్ స్టేషన్ పరిధిలోని కేసముద్రం మండలం లోని గిర్ది తండా, అమీనపురం, ఎన్ టి ఆర్ నగర్, బ్రహ్మం గారి గుడి తండా, గ్రామాల్లో గూడూరు ఎక్సైజ్ స్టేషన్ సిబ్బంది నాటు సారాయి కేంద్రాలపై దాడులు నిర్వహించడం జరిగింది.ఈ దాడులలో 1 కేసు నమోదు చేసి, ఇద్దరిని అరెస్టు చేయడం జరిగింది.12 లీటర్ల నాటు సారా స్వాధీనం చేసుకొని,200 లీటర్ల చెక్కెర పానకాన్ని ధ్వంసం చేయడం జరిగింది.అరెస్టు చేసి కేసముద్రం తహసిల్దార్ ముందు బైండోవర్ చేయటం జరిగింది...వారి వివరాలు1) నూనె ముత్తమ్మ, బ్రహ్మంగారి గుడి తండా, 2) బానోతు నిర్మల, బ్రహ్మంగారి గుడి తండా.ఈ దాడులలో గూడూరు సి ఐ భిక్షపతి, గూడూరు ఎస్సై రాజేశ్వరి మరియు సిబ్బంది సుధాకర్, నరేష్, గద్దర్, మల్లికార్జున్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా సిఐ బిక్షపతి మాట్లాడుతూ ప్రజలకు ఎక్సైజ్ ఎన్ఫోర్స్మెంట్ డైరెక్టర్ కమలహాసన్ రెడ్డి, ఆదేశాల మేరకు నాటు సారా కేంద్రాలపై నాటు సారా ముడి సరుకు రవాణా దారులపై నిఘా పెంచామని,నాటు సారా తయారుచేసిన, అమ్మిన, కొనినా, రవాణా చేసిన, నాటు సారా తయారీకి ఉపయోగించు ముడి పదార్థాలైన బెల్లం, పట్టిక, నాటు సారా తయారీకి వాడే చెక్కర మరియు ఈస్టులను కూడా అక్రమంగా రవాణా చేసిన నిలువ చేసిన చట్ట పరంగా చర్యలు తీసుకోబడతాయని హెచ్చరించారు.స్పెషల్ డ్రైవ్ లో భాగంగా విస్తృతంగా దాడులు నిర్వహించనున్నామని,చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా సిఐ తెలిపారు.

# ఎదులాపురం కొత్త మున్సిపాలిటీ గా ప్రకటించిన తెలంగాణ ప్రభుత్వం.

**సంబరాలు చేసుకుంటున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు**




**పాలేరు ఆర్సీ.18 జనవరి (తరంగాలు**

పాలేరు నియోజకవర్గం లోని. ఎదులపురం గ్రామపంచాయతీ.కొత్త మున్సిపాలిటీగా ప్రకటిస్తూ, తెలంగాణ ప్రభుత్వం రాజ పత్రాన్ని విడదల చేయడం పట్ల హర్షిస్తూ, వరంగల్ క్రాస్ రోడ్ సెంటర్ లో సంబురాలు జరుపుకున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు, అభిమానులు, కార్యకర్తలు.బాణ సంచాలు, కాల్చి కేక్ కటింగ్ చేసుకుని ఘనంగా సంబురాలు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న మద్దినేని బేబి స్వర్ణ కుమారి, మంత్రి పొంగులేటి క్యాంప్ కార్యాలయ ఇన్ చార్జి తుంబూరు దయాకర్ రెడ్డి, హరినాథ్ బాబు, ఏర్పాటుకు కృషి చేసిన మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.



# రాజకీయ రంగంలో నూతన ఒరవడిని సృష్టించిన మహానేత ఎన్టీఆర్






**-కేంద్ర ప్రభుత్వం ఎన్టీఆర్ కు భారత రత్న ఇవ్వాలి**

**-అఖిల భారత ఎన్టీఆర్ అభిమాన సంఘం గౌరవ అధ్యక్షులు ఈగ మల్లేశం**

**వర్దన్నపేట,18జనవరి, తరంగాలు :** రాజకీయ రంగంలో నూతన ఒరవడిని సృష్టించిన మహానేత ఎన్టీఆర్ అని అఖిల భారత ఎన్టీఆర్ అభిమాన సంఘం గౌరవ అధ్యక్షులు ఈగ మల్లేశం అన్నారు.శనివారం నందమూరి తారాక రామారావు 29వ వర్ధంతి సందర్భంగా హన్మకొండ బాలసముద్రంలోని ఎన్టీఆర్ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన వర్ధంతి కార్యక్రమంలో అఖిల భారత ఎన్టీఆర్ అభిమాన సంఘం గౌరవ అధ్యక్షులు ఈగ మల్లేశంముఖ్య అతిధిగా పాల్గొని ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా ఈగ మల్లేశం మాట్లాడుతూ ఎన్.టి. రామారావు నిరంతరం పేద ప్రజల కొరకు,అట్టడుగునున్న ప్రజానీకం కొరకు,తాడిత పీడిత బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కొరకు పాటుపడిన మహా వ్యక్తి అని కొనియాడారు.సమాజమే దేవాలయం ప్రజలే దేవుళ్లు మీ మనుగడ తోటి ప్రజాస్వామ్యబద్దంగా, రాజ్యాంగ బద్దంగా మీకు రావాలసిన వాటా, ఉద్యోగాలు గానీ,ఆర్థిక వనరులు గానీ,చేతి వృత్తులు గానీ,వైద్య,విద్య రంగాలలో గానీ,రైతు సంక్షేమం గానీ మీరు అన్ని రంగాలలో ఎదిగినప్పుడు నిజమైన స్వాతంత్ర్యం వచ్చినట్లు అని చాలా సందర్భాలలో ఎన్.టి. రామారావు మాట్లాడిన తీరు ఇప్పటికీ మరిచిపోలేనిదన్నారు. ప్రభుత్వాలు ఎన్నికైన ఎమ్మెల్యేలు, మంత్రులు పేదోడికి పట్టెడన్నం, కూడు, గుడ్డ,నీడ అందించినప్పుడు నిజమైన ప్రజాస్వామ్యాన్ని నిలబెట్టుకోగలరని సూచించారు. ఎన్.టి. రామారావు ఏదైన పేదవాడిని దృష్టిలో పెట్టుకొని, తెలుగువాడికి ప్రత్యేక స్థానం కల్పించాలని తెలుగుదేశం పార్టీ స్థాపించి 9 నెలలలోనే అధికారంలోకి వచ్చిన ఘనతను ప్రస్తుత పాలకులు గుర్తుపెట్టుకోవాలని అన్నారు.నాడు ప్రవేశ పెట్టిన అనేకమైన సంక్షేమ కార్యక్రమాలు ఎన్.టి.ఆర్. ని స్పూర్తిగా తీసుకొని నేటి పాలకులు అవలంభిస్తే పేదోడికి పూర్తి స్థాయిలో న్యాయం జరుగుతుందని తెలిపారు.ఎన్ని సంవత్సరాలు అయినా తెలుగు వాడి గుండెలో ఉండె మహోన్నత వ్యక్తి ఎన్.టి. రామారావు అని కొనియాడారు.అనేక సంక్షేమ రంగాల సృష్టికర్త,రాజకీయ రంగంలో కొత్త ఒరవడి సృష్టించిన డాక్టర్ నందమూరి తారక రామారావుకి ఇప్పటికైన కేంద్ర ప్రభుత్వం స్పందించి భారతరత్న ఇవ్వాలని కేంద్ర ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో మాజీ డిప్యూటి మేయర్ కక్కె సారయ్య,మాజీ కార్పొరేటర్ కుసుమ లక్ష్మీ నారాయణ,పుల్లూరు అశోక్ కుమార్,పులి రజినీకాంత్, కరిమిల్ల సంపత్ రావు,టింగిల్ కార్ హుస్సేన్ జీ,భూషబోయిన సంపత్ యాదవ్, అన్నమనేని దేవేందర్ రావు,రఘు,మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ విప్ ముద్రింప చేసిన 2025 నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ



**ఆలేరు ఆర్సీ, జనవరి 18(తరంగాలు):** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల ఐలన్న ముద్రింప జేసిన 2025 నూతన సంవత్సర క్యాలండర్ లను తుర్కపల్లి మండల కేంద్రంలో మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఆవిష్కరించడం జరిగింది.ఈ కార్యక్రమంలో తుర్కపల్లి మండల కాంగ్రెసు పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి సరస్వతి విద్యాలయం 10వేలు 25 కిలోల బియ్యం అందచేత



**ఆలేరు ఆర్సీ, జనవరి 18(తరంగాలు):** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండల కేంద్రంలోని సరస్వతి విద్యాలయంలో ఆయాగా పనిచేస్తున్న రేణుక తండ్రి రాగీరు అంజయ్య అనారోగ్య కారణంతో ఇటీవల మరణించడం జరిగింది. పేదరికంలో ఉన్న వారి కుటుంబానికి పాఠశాల తరఫున పదివేల రూపాయలు 25 కేజీల బియ్యం సహాయం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ తౌర్ర విష్ణు, ప్రిన్సిపాల్ పంజాల నర్సయ్య,వైస్ ప్రిన్సిపాల్ ఐలయ్య, ఉపాధ్యాయులు విష్ణు, యాసిన్ సుధాకర్ మరియు మహేశ్వరి, శైలజ, కృష్ణవేణి, లక్ష్మి, ఉపేంద్ర, మమత, అప్రజిత, సావిత్రమ్మ పాల్గొన్నారు .

## సర్వమత సమ్మేళనానికి జానపహాడ్ దర్గా ప్రతీక

**-సంతాన ప్రాప్తి కోసం సైదులుకు మొక్కులు**

**-400 ఏళ్ళ నాటి ప్రాశస్త్యంతో విరాజిల్లుతున్న దర్గా**

**-సఫాయిబావి నీరు సర్వరోగ నివారణకు మందు**

**-వాడపల్లి రాజు పర్యటనతో వెలుగులోకీ వచ్చిన స్థలపురాణం**

**-2001 లో దర్గా విస్తరణ**

**-ఈ నెల 23,24,25 లలో ఉర్సు ఉత్సవాలు**

**-ఆదివారం రోజున ఉర్సు ఉత్సవాలను సమీక్షించ నున్న మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి**

**-దర్గా అభివృద్ధి పై మంత్రి ఉత్తమ్ మార్క్**



**సూర్యాపేటజిల్లా బ్యూరో, జనవరి 18,తరంగాలు** సర్వమత సమ్మేళనానికి ప్రతీకగా నిలిచిన జానపహాడ్ దర్గా ఉర్సు ఉత్సవాలు ఈ నెల 23,24,25 లలో ఏర్పాటుకు రంగం సిద్ధమైంది ఇక్కడ జరిగే ఉర్సు ఉత్సవాలకు లక్షలాది మంది భక్తులు సందర్శించనున్న నేపథ్యంలో ఏర్పాట్లను పరిశీలించేందుకు గాను స్థానిక శాసనసభ్యులు రాష్ట్ర నీటిపారుదల,పౌర సరఫరాల శాఖామంత్రి కెప్టెన్ ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి ఈ ఆదివారం రోజున జాన పహాడ్ దర్గాను సందర్శించనున్నారు 400 ఏళ్ల నాటి జానపహాడ్ దర్గా ప్రాశస్త్యం కాపాడేందుకు గాను హుజుర్నగర్ నుండి వరుసగా మూడు సార్లు శాసనసభ్యుడిగా ఎన్నికయి,అటు ఉమ్మడి రాష్ట్రంలో ఇటు ప్రత్యేక తెలంగాణా రాష్ట్రంలో మంత్రిగా విధులు నిర్వర్తిస్తున్న మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అవిరళ కృషి చేస్తున్నారు.అందులో బాగంగా ఉమ్మడి రాష్ట్రంలో మంత్రిగా ఉన్నప్పుడు 60 లక్షల నియోజకవర్గ అభివృద్ధి నిధులను దర్గా అభివృద్ధి పనులకు కేటాయించారుఈ నిధులతో సందల్ ఖాన(గంధం సత్రం)నిర్మాణం, యాత్రికుల వసతి గృహాల నిర్మాణం,ఐదు వాటర్ ట్యాన్క్ ల ఏర్పాటు,స్పాట్ హౌస్ సి.సి ఫ్లోరింగ్ తో కలిపి,మసీదు షెడ్ నిర్మాణంతో పాటు గెస్ట్ హౌస్,దర్గా లోపటి క్యూ లైన్ స్టాండ్ లను ఏర్పాటు చేశారు.అంతే గాకుండా తిరిగి తెలంగాణా రాష్ట్రంలో మంత్రిగా బాధ్యతలు చేపట్టిన మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తాజగా దర్గా అభివృద్ధి కోసం కోటి 11 లక్షల రూపాయలను మంజూరు చేసి దర్గా పై తనకున్న మమకారాన్ని చాటుకున్నారుఈ నిధులతో సందల్ ఖానా గంధం సత్రం దగ్గర డ్రైనేజీ, బాత్ రూమ్ లు, మసీదు దగ్గర షెడ్లు,దర్గా దగ్గర రెండు బోర్ మోటార్లు, దర్గా చుట్టూ,దర్గా ముందు సి.సి.రోడ్లు, సందల్ ఖానా (గంధపు సత్రం) దగ్గర సి.సి.ఫ్లోరింగ్, మసీదు దగ్గర సి.సి రోడ్లతో పాటు డ్రైనేజీ నిర్మాణపు పనులు,సందల్ ఖానా బావి దగ్గర నుండి డ్రైనేజీ నిర్మాణపు పనులను చేపట్టారు ఇంతటి ప్రాశస్త్యం కలిగిన జానపహాడ్ దర్గా అభివృద్ధికి మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అందిస్తున్న చేయుతను గుర్తించిన జానపహాడ్ సైదులు భక్తులు 400 ఏళ్ల కిందట దర్గా ఉత్సవాలను ప్రారంభించిన శేషారెడ్డిని గుర్తుకుతెచ్చుకుంటున్నారు. ఒక్క మాటలో చెప్పాలి అంటే జానపహాడ్ ప్రాశస్త్యం గుర్తించి అక్కడ 400 ఏళ్ల కిందట దివంగత శేషారెడ్డి ఉర్సు ఉత్సావాలను ప్రారంభిస్తే... ఆ ఉర్సు ఉత్సవాల పరంపరను కొనసాగించడంతో పాటు దర్గా అభివృద్ధికి ప్రత్యేక నిధులు కేటాయిస్తూ ఉర్సు ఉత్సవాలకు తరలి వచ్చే భక్తుల సౌకర్యార్థం వసతులు సమకూరుస్తున్న మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి దర్గా అభివృద్ధిపై కెప్టెన్ మార్క్ వేసుకున్నారనే చెప్పుకోవలసి ఉంటుంది.

## శతాధిక వృద్ధురాలు మేకల మల్లమ్మ మృతి.



**పాలేరు ఆర్సీ 13 జనవరి (తరంగాలు)** శతాధిక వృద్ధురాలు మేకల మల్లమ్మ మృతి. కుటుంబానికి తీరని లోటు. తిరుమలాయపాలెం మండలంలోని పిండిప్రోలు గ్రామానికి చెందిన సీనియర్ పాత్రికేయుల మేకల నాగరాజు నాయనమ్మ మేకల మల్లమ్మ (101) శనివారం ఉదయం వయోభారంతో ఆమె స్వగృహంలో స్వర్గస్తులయ్యారు. ఈ సందర్భంగా ఆమె భౌతికకాయాన్ని తహసిల్దార్ పివి.రామకృష్ణ సందర్శించి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు.మల్లమ్మ మనవళ్లు మేకల యాదగిరి, సత్యనారాయణ,నాగరాజు,శేఖర్ లను పరామర్శించి ఓదార్చారు.కాగా మల్లమ్మ అంతిమ యాత్ర స్వగృహం నుండి వ్యవసాయ క్షేత్రం వరకు భారీ జన సందోహం నడుమ కొనసాగింది.ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు రామనబోయిన వెకంటేశ్వర్లు, పులుగుజ్జు వెంకటస్వామి, వెంకటేశ్వర్లు, మేకల మల్లయ్య, రాజాలు, సిద్ధయ్య, బంధువులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# పటేల్ పట్వారీ వ్యవస్థను రూపుమాపిన గొప్ప నాయకుడు ఎన్టీఆర్





**-టీడీపీ వర్ధన్నపేట నియోజకవర్గ ఇంచార్జ్ చాడ మరియ(సురేఖ)**

**వర్ధన్నపేట,18జనవరి,తరంగాలు :** నాటి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పటేల్ పట్వారీ వ్యవస్థను రూపుమాపిన గొప్ప నాయకుడు ఎన్టీఆర్ అని టీడీపీ వర్ధన్నపేట నియోజకవర్గ ఇంచార్జ్ చాడ మరియ(సురేఖ) అన్నారు.వర్ధన్నపేట మండలంలోని ఇల్లంద గ్రామంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి దివంగత నందమూరి తారక రామారావు 29వ వర్ధంతి సందర్భంగా వర్ధన్నపేట నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ చాడ మరియ (సురేఖ) ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళు లర్పించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నందమూరి తారక రామారావు నట సార్వభౌముడు తెలుగుదేశం పార్టీ స్థాపించి 8 నెలలకే అధికారంలో తీసుకువచ్చిన ఘనత అయనదేనని అన్నారు.తను ముఖ్యమంత్రిగా రెండు రూపాయలకు కిలో బియ్యం,పేదవాడికి ఇండ్లు,వృద్దులకు పెన్షన్,పటేల్ పట్వారి వ్యవస్థపై ఉక్కు పాదం మోపిన నాయకుడని కొనియాడారు. రైతులకు భూమి శిస్తు నుండి విముక్తి కలిగించిన ఏకైక ముఖ్యమంత్రి ఎన్టీఆర్ అని గుర్తు చేశారు. మహిళలకు సమాన హక్కులు కలిగి ఉండేలా జీవో తీసుకొచ్చిన మహానీయుడని, మహిళా సంఘాలకు రుణాలతో పాటు సంక్షేమ పథకాలు, చట్టసభల్లో అధికారాలు తీసుకువచ్చిన నాయకుడు అని కొనియాడారు.ఈ కార్యక్రమంలో వర్ధన్నపేట మండల అడహక్ కమిటీ మెంబర్ మునుకుంట్ల దేవేందర్, చెంగల రాజు, కామిండ్ల సమ్మయ్య,పల్లె కృష్ణారెడ్డి, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# కంఠమమహేశ్వర స్వామి ఆలయ అభివృద్ధికి పీఏసీఎస్ చైర్మన్ కౌడగాని ఆర్థిక సహాయం



**వర్ధన్నపేట,18జనవరి,తరంగాలు :** శ్రీ కంఠమమహేశ్వర స్వామి ఆలయ అభివృద్ధికి వర్ధన్నపేట పీఏసీఎస్ చైర్మన్ కౌడగాని రాజేష్ ఖన్నా ఆర్థిక సహాయం అందజేశారు.శనివారం మండలంలోని కొత్తపల్లి గ్రామంలోని రాజేష్ ఖన్నా నివాసంలో ఇల్లంద గౌడ సంఘం ప్రతినిధులు రాజేష్ ఖన్నాను మర్యాద పూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా గౌడ సంఘం ప్రతినిధులు పీఏసీఎస్ చైర్మన్ కౌడగాని రాజేష్ ఖన్నాను ఇల్లంద గ్రామంలోని గౌడల ఇలవేల్పు అయిన శ్రీ కంఠమమహేశ్వర స్వామి ఆలయ అభివృద్ధికి సహకరించాలని కోరగా సుముఖత వ్యక్తం చేస్తూ పది వేలు ఆర్థిక సహాయం అందజేశారు.ఈ కార్యక్రమంలో గౌడ సంఘం అధ్యక్షులు సమ్మెట సూరి,కత్తి వేణు కుమార్,గడ్డం నాగరాజు,తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నివాళులు



**పాలేరు ఆర్సీ 18 జనవరి (తరంగాలు).** ఖమ్మం రూరల్ మండలం బారుగూడెం పంచాయతీలోని శ్రీ సిటీ చైర్మన్ గరికపాటి వెంకట్రావు, వి ఏ డెవలపర్స్ అధినేత గరికపాటి ఆంజనేయ ప్రసాద్ మాతృమూర్తి గరికపాటి వెంకటరత్నం పోలేపల్లి లో శనివారం మృతి చెందారు. అలాగే వరంగల్ క్రాస్ రోడ్డుకు చెందిన మెడకంటి శేషమ్మ మృతి చెందారు. కాగా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పోలేపల్లి పంచాయతీ పరిధిలోని భద్రాద్రి కాలనీలో వెంకటరత్నం, వరంగల్ క్రాస్ రోడ్ మారుతి నగర్ లోని శేషమ్మ మృతదేహాలను సందర్శించి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా నాయకులు మద్ది మల్లారెడ్డి, భూక్య సురేష్ నాయక్, మండల నాయకులు కళ్లెం శేశిరెడ్డి , కొక్కు రాజు ,షాబాదు కర్ణాకర్ రెడ్డి, సత్తార్ తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన ప్రతి పేద కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు

**-ప్రజా సంక్షేమమే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ ధ్యేయం**

**-మార్కెట్ కమిటీ చైర్మన్,కాంగ్రెస్ పార్టీ ఎస్సీ విభాగం వరంగల్ జిల్లా అధ్యక్షుడు నరుకుడు వెంకటయ్య**



**వర్ధన్నపేట,18జనవరి,తరంగాలు :** ఇందిరమ్మ రాజ్యంలో ప్రతి నిరుపేద కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందుతాయని వర్ధన్నపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్,కాంగ్రెస్ ఎస్సీ విభాగం జిల్లా అధ్యక్షులు నరుకుడు వెంకటయ్య తెలిపారు.శనివారం వర్ధన్నపేట మండలంలోని కట్ర్యాల గ్రామంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన నాలుగు సంక్షేమ పథకాల సర్వేలో గ్రామ ప్రత్యేక అధికారి,వర్ధన్నపేట తహసీల్దార్ విజయ్ సాగర్,మండల ప్రత్యేక అధికారి వెంకటేశ్వర్లు తో కలిసి వర్ధన్నపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్,కాంగ్రెస్ పార్టీ ఎస్సీ విభాగం వరంగల్ జిల్లా అధ్యక్షుడు నరుకుడు వెంకటయ్య పాల్గొన్నారు.ఈ సందర్భంగా వెంకటయ్య మాట్లాడుతూ ప్రజల సంక్షేమం కోసమే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం పని చేస్తుందని అన్నారు.ఇందిరమ్మ రాజ్యంలో దరఖాస్తు చేసుకున్న ప్రతి ఒక్కరికీ రేషన్ కార్డులు మంజూరు చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీకే దక్కుతుందన్నారు.ఈ నెల 26 నుండి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నాలుగు సంక్షేమ పథకాలు అమలు చేయబోతుందని, అర్హులైన పేదలందరికీ ప్రభుత్వ పథకాలు అందుతాయని, ప్రజలందరు అధికారులకు సహకరించాలని కోరారు.

# ఆత్మకూరు(ఎం)మండల కేంద్రంలో ఘనంగా మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారకరామారావు వర్ధంతి



**ఆలేరు ఆర్సీ, జనవరి 18(తరంగాలు):** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండల కేంద్రంలో శనివారం రోజున తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు, తెలుగువారి ఆత్మగౌరవ ప్రతీక స్వర్గీయ నందమూరి తారక రామారావుకి భారతరత్న ఇచ్చి గౌరవించాలని తెలుగుదేశం పార్టీ ఆలేరు నియోజకవర్గ ఇన్చార్జి, భువనగిరి పార్లమెంట్ ఆడ్ హక్ కమిటీ సభ్యులు డిమాండ్ చేయడం జరిగింది. ఆత్మకూరు(ఎం) మండల కేంద్రంలో మండల పార్టీ అధ్యక్ష కార్యదర్శులు బొబ్బల పద్మా రెడ్డి సామ కృష్ణారెడ్డిల ఆధ్వర్యంలో జరిగిన ఎన్టీఆర్ వర్ధంతి కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరై ఎన్టీఆర్ మరియు కామ్రేడ్ ధర్మబిక్షంల విగ్రహాలకు పూలమాలంకరణ చేసి ఘనంగా నివాళులర్పించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశంలోనే ఆహార భద్రత కల్పించడం కోసం రెండు రూపాయల కిలో బియ్యం పథకం తీసుకొచ్చి సంక్షేమ పథకానికి నాంది పలికినటువంటి వ్యక్తి ఎన్టీ రామారావు అని,మాండలిక వ్యవస్థ ఏర్పాటు చేసి ప్రజల వద్దకు పాలన తీసుకువచ్చిన మహెూన్నత నాయకులు, తెలంగాణలో పటేల్ పట్వారి వ్యవస్థను రద్దుచేసి తెలంగాణ రైతాంగాన్ని విముక్తి పరిచినటువంటి మహానాయకుడు యుగపురుషుడు స్వర్గీయ నందమూరి తారక రామారావుకి భారతరత్న ఇచ్చి తీరాలని డిమాండ్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో భువనగిరి పార్లమెంటు పార్టీ కార్యదర్శి ఆడ్ హక్ కమిటీ సభ్యులు గుండా భాస్కర్, యాదగిరిగుట్ట మండల పార్టీ అధ్యక్షులు మచ్చ నరసింహ గౌడ్, ప్రధాన కార్యదర్శి కళ్లెం బాబురావు గౌడ్, నాయకులు బండ కింద కృష్ణ గౌడ్,రాజా సింగ్, సుంచు పెద్ద పోచయ్య తదితరులు పాల్గొన్నారు.

# పలు కుటుంబాలకు ఆర్థిక సహాయం అందజేసిన డాక్టర్ ర్యాకల శ్రీనివాస్





**ఆలేరు ఆర్సీ, జనవరి 18(తరంగాలు):** యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి మండలం తాజ్పూర్ గ్రామంలో ఇటీవల అనారోగ్యంతో మృతిచెందిన కుటుంబాలైన ఓరుగంటి నరసింహ గౌడ్ ,కోట ఎల్లయ్య మరియు షేక్ మున్నాబీల కుటుంబ సభ్యులను పరమార్శించి, ప్రతి కుటుంబానికి 5వేలు రూపాయల చొప్పున 15వేలు ఆర్థిక సహాయం అందించిన సామాజికవేత్త, బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు డాక్టర్ ర్యాకల శ్రీనివాస్. భవిష్యత్తులో వారి కుటుంబాలకు అండగా ఉంటానని అన్నారు. వారితో పాటు నాయకులు ఓరుగంటి రమేష్ గౌడ్, గంజి సందీప్, పండుగ కిరణ్, బొమ్మారపు బాల్ రాజు, షేక్ యాకూబ్ తదితరులు పాల్గొన్నారు.



# ఉచిత గర్భకోశ వ్యాధుల చికిత్స శిబిరం.








**మహబూబాబాద్ బ్యూరో జనవరి 18 ( తరంగాలు)**
మహబూబాబాద్ మండలం వెంనూర్ గ్రామంలో జిల్లా పశు గణాభివృద్ధి సంస్థ మరియు పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో ఉచిత గర్భకోష వ్యాధుల చికిత్స శిబిరం, దూడల ప్రదర్శన నిర్వహించడం జరిగింది ఈ శిబిరంనకు స్థానిక పశువైద్య అధికారి డాక్టర్ నాళ్ళం అశోక్ ముఖ్యఅతిథిగా హాజరై రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆడ దూడలు పుట్టే లింగ నిర్ధారణ చేసిన సెక్స్ సార్టెడ్ సేమెన్ అందుబాటులో ఉన్నదని దీనిని రైతు సోదరులు సద్వినియోగం చేసుకోవాలని కోరడం జరిగింది ఈ శిబిరంనకు పశువైద్యాధికారి డాక్టర్ నాళ్ళం అశోక్ . వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేయడం జరిగింది ఈ శిబిరంలో 65 పశువులు రాగా 38 ఎదుకు రాని పశువులకు 23 దూడలకు నట్టల నివారణ మందులు 4 పాడిపశువులకు గర్భకోశ వ్యాధులకు చికిత్సలు జరిపారు ఈ శిబిరంలో మహబూబాబాద్ ఏరియా గోపాలమిత్ర సూపర్వైజర్ కరిమిళ్ళ రఘువీర్ , గోపాలమిత్రులు జె సుధాకర్, ఎస్.కె యాకుబ్ పాషా, బి సంతోష్ గ్రామ పాడి రైతులు పాల్గొని విజయవంతం చేయడం జరిగింది

## నూతన పట్టు వస్త్రాలంకరణ కార్యక్రమంలో పాల్గొన్న యెల్లంల సంజీవరెడ్డి



**ఆలేరు ఆర్సీ, జనవరి 18(తరంగాలు):**
యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు (ఎం) మండల కేంద్రంలోని వై బి ఆర్ ఫంక్షన్ హాల్లో మోటకొండూరు మండలంలోని కొండాపురం గ్రామ మాజీ ఉపసర్పంచ్ కొప్పుల మల్లారెడ్డి కుమార్తె మరియు కుమారుని నూతన పట్టు వస్త్రాలంకరణ కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు మరియు ఆలేరు నియోజకవర్గ సీనియర్ నాయకులు యెల్లంల సంజీవరెడ్డి.ఈ కార్యక్రమంలో కొండాపురం గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు మరియు మోటకొండూరు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు,ఆత్మకూరు(ఎం) మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.


# అర్హులైన నిరుపేదలందరికీ రేషన్ కార్డులు ఇవ్వాలి


**-తహసిల్దార్ కు వినతిపత్రం అందిస్తూన్న అఖిల పక్ష నాయకులు.**



**పాలేరు ఆర్సీ.18 జనవరి (తరంగాలు)**
ఖమ్మం జిల్లా తిరుమలాయపాలెం మండలంలో ఉన్న వివిధ గ్రామాల ప్రజలు నిరుపేదలుగా చాలామంది ఉన్నారు, కొత్తగా పెళ్లిళ్ల అయి, పిల్లలు ఉండి , సొంత కుటుంబంగా జీవనం పొందుతున్నారు, అలాగే కొన్ని రోజుల క్రితం జరిపిన సామాజిక, ఆర్థిక, విద్య, రాజకీయ, కులగనన సర్వేలో ఎన్యూమరేషన్ బ్లాక్, లో కుటుంబాలుగా విడివిడిగా, ఇండ్లను వేరుచేసి, సర్వే చేసినారు, ఆ సర్వేలో రేషన్ కార్డు చాలామంది ప్రజలు తెలిపినారు, అలాగే ప్రజా పాలన లో, మరియు గత ప్రభుత్వంలో కూడా దరఖాస్తు చేసి ఉన్నారు, పై అధికారుల ద్వారా వచ్చిన లిస్టులో, కొందరి మాత్రమే వచ్చి, రేషన్ కార్డుకు అర్హులై ఉన్న ,వారి పేర్లు లేవు, ప్రభుత్వం అందించే ప్రతి పథకం కు, రేషన్ కార్డు ప్రామాణికం అని తెలపడంతో, రేషన్ కార్డు లిస్టులో పేరులేని అర్హులై వున్నా, వారు నష్టపోతారు, కావున కలెక్టర్ , మరియు మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి , తక్షణమే స్పందించి, గ్రామ సభలు ప్రారంభం కాకమునుపే, రేషన్ కార్డు లిస్టులో పేర్లు రానివారి నుండి దరఖాస్తులు స్వీకరించి, గ్రామ సభలలో వీటిపై కూడా విచారణ చేసి అందరితోపాటు ,రేషన్ కార్డు ఇవ్వాలని, లేని పక్షం లో, ప్రభుత్వం చేసే తప్పిదలను,ప్రజల కు, తెలిపి రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో, అధికార పార్టీ తగిన గుణపాఠం ప్రజలే చెపుతారని తెలువుతూ,తిరుమలాయపాలెం మండలం లోని బిఆర్ ఎస్ , బిఎస్పీ, సిపిఎం డి ఎస్పీ , పార్టీల ఆధ్వర్యంలో తహశీల్దార్ కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది.ఈ యొక్క కార్యక్రమంలో, బి.ఆర్.ఎస్. మండల నాయకులు,గంట కృష్ణ, గుగ్గిళ్ళ అశోక్, మండల సంయుక్త కార్యదర్శి పోలెపొంగు వెంకటేశ్వర్లు, సిపిఎం పార్టీ మండల కార్యదర్శి, కొమ్ము శ్రీను, జిల్లా నాయకులు ఎర్ర శ్రీకాంత్ ఎర్ర శ్రీకాంత్, డివైఎఫ్ఐ మండల కార్యదర్శి,దాసరిమహేందర్, నెర్సుల వెంకటేష్, బిఎస్పీ, జిల్లా నాయకులు ఎన్నబోయిన రమేష్,పాలేరు అసెంబ్లీ అధ్యక్షులు, మట్టే నాగేశ్వరరావు, పాలేరు అసెంబ్లీ ప్రధాన కార్యదర్శి, కొమ్ము పూలే,డివిజన్ నాయకులు, పోలెపొంగు మల్సూర్, డిఎస్పి మండల్ నాయకులు నేలమర్రి సురేష్ మహారాజ్, పల్లెల లక్ష్మణ్, తదితరులు పాల్గొన్నారు.

# తల్లిదండ్రులను గౌరవిస్తేనే సమాజంలో తగిన గుర్తింపు





**-సోల్తి ఉప్పలయ్య విగ్రహావిష్కరణలో పీఏసీఎస్ చైర్మన్ కౌడగాని రాజేష్ ఖన్నా**

**వర్ధన్నపేట,18జనవరి,తరంగాలు :**
తల్లిదండ్రులను గౌరవిస్తేనే సమాజంలో తగిన గుర్తింపు ఉంటుందని పీఏసీఎస్ చైర్మన్ కౌడగాని రాజేష్ ఖన్నా అన్నారు.శనివారం మండలంలోని కొత్తపల్లి గ్రామంలో సోల్తి ఉప్పలయ్య ప్రథమ మాషికం వార్షికోత్సవం సందర్భంగా వ్యవసాయ క్షేత్రంలో ఏర్పాటు చేసిన సోల్తి ఉప్పలయ్య విగ్రహాన్ని పీఏసీఎస్ చైర్మన్ కౌడగాని రాజేష్ ఖన్నా ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజబాబు, రాంబాబు వారి తండ్రి చిన్నతనం నుంచి ఎంతో కష్టపడి కూలి స్థాయి నుండి ఎన్నో మెట్లు ఎక్కి తన పిల్లలకు కావాల్సిన పదిహేను ఎకరాలు సంపాదించి నిరంతరం వ్యవసాయంలో నిమగ్నం అయి ఆదర్శ రైతుగా కొనసాగాడని తెలిపారు.ఈ విధంగా రైతుగా కొనసాగుతుండగా ఆకస్మత్తుగా గత జనవరిలో ఒక యాక్సిడెంట్ తో అకాల మరణం పొందాడని తన తండ్రికి వ్యవసాయం పై ఉన్న మక్కువ వల్ల వ్యవసాయ క్షేత్రంతో ఉన్న అనుబంధాన్ని ఎల్లవేళలా నిలపాలనే ఉద్దేశ్యంతో ఆయన కుమారులు వ్యవసాయ క్షేత్రంలో విగ్రహాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయం అన్నారు.ప్రథమ వార్షిక మాశకం సందర్భంగా గ్రామ ప్రజలు,బంధువులు ఉప్పలయ్య విగ్రహానికి నివాళు లర్పించారు.

# ఉచిత మెగా మెడికల్ క్యాంప్ విజయవంతం






**హన్మకొండ ప్రతినిధి/ తరంగాలు**
రంగశాయి పేటలోని శివశ్రీ హాస్పిటల్ 38 సంవత్సరాలు పూర్తి చేసుకుని 39వ సంవత్సరం అడుగిడుతున్న సందర్భంగా ఉచితం మెగా మెడికల్ క్యాంపు నిర్వహించారు.శివ శ్రీ హాస్పిటల్,లయన్స్ క్లబ్ ఆఫ్ ఆత్మీయ ప్రేమలత, లయన్స్ క్లబ్ ఆఫ్ హన్మకొండ గోల్డ్, లయన్స్ క్లబ్ ఆఫ్ ఆత్మీయ ల ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ మెగా హెల్త్ క్యాంపులో 200 మంది పేద మధ్యతరగతి పేషెంట్లకు వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు ఇవ్వడం జరిగింది.ఉచిత న్యూరోపతి పరీక్షలు చేయడం జరిగింది,ప్రముఖ జనరల్ ఫియేషన్ వైద్య నిపుణులు డాక్టర్ టి శ్రీకాంత్,డాక్టర్ కమలాపుల ప్రపుల్ల,డాక్టర్ రాజేశ్వరి డాక్టర్ దామోదర చారి,ప్రముఖ వైద్యులు పాల్గొన్నారు, మేనేజింగ్ డైరెక్టర్ లయన్స్ క్లబ్ మొదటి జిల్లా గవర్నర్ లయన్ డాక్టర్ కే చంద్రశేఖర్ ఆర్య మాట్లాడుతూ గత 39 సంవత్సరాలుగా వైద్య సేవలో పేద మధ్యతరగతి ప్రజలకు సేవ చేయడం నా అదృష్టం అన్నారు ఇంతకాలం ఆదరించిన ప్రజలకు ధన్యవాదాలు తెలియజేశారు.ఇందులో మూడు లైన్స్ క్లబ్ ప్రతినిధులు పాల్గొన్నారు,డాక్టర్ కే రాజేశ్వరి ప్రెసిడెంట్ డాన్స్ క్లబ్ ఆఫ్ ఆత్మీయ ప్రేమలత,డాక్టర్ శంకేశి కరుణ శ్రీ సెక్రెటరీ,గండి సమ్మయ్య డైరెక్టర్, విష్ణువర్ధన్,గుర్రపు రామచందర్,డాక్టర్ కేడల అనూష,మార్గం ప్రభాకర్,కళ్యాణి, లత,పూర్ణ మరియు బాలు, రాసవేటి వాసవ్ దత్తాత్రేయ తదితరులు పాల్గొన్నారు

# అర్హులందరికి సంక్షేమ పథకాలు అందాలి.





**-జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్**

**మహబూబాబాద్ బ్యూరో జనవరి18 (తరంగాలు)**
అర్హులందరికి సంక్షేమ పథకాలు అందించడానికి అధికార యంత్రాంగం క్షేత్ర స్థాయిలో సర్వే నిర్వహిస్తుందని, రాష్ట్ర ప్రభుత్వం జనవరి 26 నుండి అమలుచేయనున్న 4 సంక్షేమ పథకాల క్షేత్ర స్థాయి సర్వే ప్రక్రియ పారదర్శకంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ అన్నారు.గూడూరు మండలం నక్కబండ, దామరవంచ గ్రామ పంచాయితీలలో జరుగుతున్న రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, క్రొత్త రేషన్ కార్డుల జారీ, ఇందిరమ్మ ఇండ్ల విచారణ ప్రక్రియను జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ స్వయంగా పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన నాలుగు పథకాల అమలుకు జిల్లాలో సర్వే ప్రక్రియ విచారణా బృందాలు క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ వివరాలను నమోదు చేయాలని అన్నారు. సర్వే నిర్వహణ ద్వారా పథకాల అమలకు లబ్ధిదారులను ఎంపిక చేయడం జరుగుతుందని తెలిపారు. సర్వే నిర్వహణకు ప్రజల సహకారం అందించాలని ఆయన సూచించారు. ప్రభుత్వం ప్రకటించిన నాలుగు పథకాల లబ్ధి ప్రతి కుటుంబానికి అందేలా చర్యలు తీసుకోవడం ప్రధాన లక్ష్యంగా పెట్టుకున్నామని ఆయన స్పష్టం చేశారు. రైతు భరోసాకు సాగులో ఉన్న భూముల వివరాలు నమోదుకు వ్యవసాయ, రెవెన్యూ అధికారులు సంయుక్తంగా సర్వేలో పాల్గొని వ్యవసాయానికి అనువుగా లేని భూములు అనగా నాలాలు, కన్వర్షన్ అయిన భూములు, రియల్ ఎస్టేట్ భూములు, మైనింగ్ చేస్తున్న భూములు, ప్రభుత్వం ప్రాజెక్టులు కొరకు తీసుకున్న భూములు తదితర వివరాలను ఎలాంటి పొరపాటుకు తావులేకుండా పకడ్బందీగా నమోదులు చేయాలని తెలిపారు. సర్వేలో ఏమైనా సమస్యలు వస్తే కారణాలను వ్రాయాలని సూచించారు. 16 నుండి 20వ తేది వరకు సర్వే జరుగుతుందని, 21 నుండి 24వ తేది వరకు గ్రామసభలు నిర్వహించి అర్హుల జాబితాను సిద్ధం చేయనున్నట్లు తెలిపారు. నిర్దేశించిన షెడ్యూల్ ప్రకారం సర్వే, గ్రామసభలు నిర్వహించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి, తహసిల్దార్, ఇతర అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# మితిమీరిన వేగం ప్రాణాశంకటం

**-ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ ఐపీఎస్**



**మహబూబాబాద్ బ్యూరో, జనవరి 18, ( తరంగాలు)**
మితిమీరిన వేగంతో వాహనాలు నడిపి రోడ్డు ప్రమాదాలకు గురై కుటుంబ సభ్యులకు తీరని దుఃఖాన్ని మిగిల్చుతున్నారని మహబూబాబాద్ జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ ఐపీఎస్ ప్రకటనలో తెలిపారు .ఈ క్రమంలో రోడ్డు నిబంధనలపై ఎన్ని అవగాహన కార్యక్రమాలు నిర్వహించినా వాహనదారులు కొద్దిరోజులు మాత్రమే నిబంధనలు అనుసరిస్తూ మళ్లీ యథావిధిగా మారుతున్నారని అన్నారు.ఏ విషయంలోనైనా చట్టాలు కఠినంగా అమలు చేస్తే వచ్చే ఫలితాల కన్నా ప్రజలు స్వచ్ఛందంగా చట్టం పరిధిలో నడుచుకుంటేనే ఆశించిన ఫలితాలు వస్తాయని సూచించారు.రోడ్డు ప్రమాదాల నివారణ కోసం ప్రతిఏటా దేశవ్యాప్తంగా రోడ్డు భద్రతా వారోత్సవాలు నిర్వహిస్తారు. ఇందులో భాగంగా ఇప్పటికే జిల్లావ్యాప్తంగా రవాణా, పోలీస్ శాఖ ఆధ్వర్యంలో వాహనదారులకు రోడ్డు ప్రమాదాలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు.అజాగ్రత్తగా వాహనాలు నడిపి రోడ్డు ప్రమాదాలకు గురై మరణించిన వారిలో హెల్మెట్ లేకుండా, సీట్ బెల్టు లేకుండా, పరిమితికి మించి వాహనాలు నడిపి ప్రమాదాలకు గురైన వారే అధికంగా ఉన్నారు.

**-జాగ్రత్తలు పాటిస్తే......**

వాహనదారులు జాగ్రత్తలు పాటిస్తే రోడ్డు ప్రమాదాలను నివారించవచ్చు. ముఖ్యంగా తాగి వాహనాలను నడిపే వారి వల్ల, ర్యాష్ డ్రైవింగ్ వల్ల జరిగే రోడ్డు ప్రమాదాలతో భారీగా ప్రాణనష్టం జరిగే ఆస్కారం ఉంటుంది. కాబట్టి తాగి వాహనాలు, ర్యాష్ డ్రైవింగ్ చేయకూడదు. 18 సంవత్సరాలు నిండిన తర్వాత రవాణా శాఖ నుంచి డ్రైవింగ్ లైసెన్స్ పొందిన తర్వాతనే వాహనాలు నడపాలి. సెల్ఫోన్ మాట్లాడుతూ వాహనాలు నడపడం వల్ల రోడ్డు ప్రమాదాలు ఎక్కువగా జరిగే ఆస్కారం ఉండటంతో సెల్ఫోన్ మాట్లాడుతూ వాహనాలు నడపకూడదు. వాహనడ్రైవర్లు ఎక్కువ గంటలు వాహనాలను నడపడం వల్ల అలసిపోయి నిద్రలోకి జారుకొని అర్ధరాత్రి తెల్లవారుజాము వరకు రోడ్డు ప్రమాదాలు ఎక్కువగా జరుగుతాయి. డ్రైవర్లు అలసిపోయే వరకు ఎక్కువ గంటలు వాహనాలను నడపకూడదు. పరిమితికి మించి వాహనాల్లో ప్రయాణికులను ఎక్కించుకోకూడదు.

**-వినూత్నంగా ప్రచారం..**

జాతీయ రోడ్డు భద్రతా వారోత్సవాలను పురస్కరించుకుని ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ ఐపీఎస్ ఆదేశాలతో పోలీస్ అధికారులు రోడ్డు ప్రమాదాల నివారణ కోసం జిల్లాలో వాహనదారులకు, ఆటోడ్రైవర్లకు, లారీ డ్రైవర్లకు, ఆర్టీసి డ్రైవర్లతోపాటు ప్రజలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. రోడ్డు నిబంధనలు అతిక్రమించే వారికి జరిమానాల రూపంలో నగదు వసూలు చేసే అధికారులు ప్రస్తుతం ప్రజల్లో మార్పు రావడం కోసం వినూత్నంగా జరిమానాలకు బదులుగా హెల్మెట్, సీటుబెల్టు ధరించని వాహనదారులకు పూలు అందిస్తూ మార్పును కోరుకుంటున్నారు.రోడ్డు ప్రమాదాల నివారణ కోసం రవాణా, పోలీస్ శాఖ ఆధ్వర్యంలో సంయుక్తంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నాం. రోడ్డు ప్రమాదాలు జరగకూడదంటే వాహనదారుల్లో స్వచ్ఛందంగా మార్పు రావాలి. మితిమీరిన వేగంతో వాహనాలు నడిపి రోడ్డు ప్రమాదాల్లో మరణిస్తే కుటుంబ సభ్యులకు కలిగే ఆవేదనను ప్రతి ఒక్కరు దృష్టిలో ఉంచుకోవాలి. చట్టాలను అతిక్రమించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటాం అని ఎస్పీ తెలిపారు.

# అన్ని జిల్లా ల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించిన మంత్రులు






**-అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందిస్తాం**

**-రాష్ట్ర మంత్రులుఉత్తమ్ కుమార్ రెడ్డి, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు,**

**మహబూబాబాద్ బ్యూరో,జనవరి 18, ( తరంగాలు)**
అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా అందిస్తామని, ఇదొక నిరంతర ప్రక్రియ అని రాష్ట్ర నీటి పారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రిఉత్తమ్ కుమార్ రెడ్డి, సమాచార పౌర సరఫరాల శాఖ, రెవెన్యూ, గృహ నిర్మాణ శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి, రాష్ట్ర వ్యవసాయ, జౌళి, మార్కెటింగ్, సహకార శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు.శనివారం హైదరాబాద్ నుండి నూతన రేషన్ కార్డులు జారీ, రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా తదితర పథకాలపై రాష్ట్ర మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, పొంగులేటి శ్రీనివాస రెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు, సీఎస్ శాంతి కుమారిలతో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.ఇట్టి వీడియో కాన్ఫరెన్స్ కు ఐడిఓసి కార్యాలయం నుండి జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ లెనిన్ వత్సల్ టొప్పో, జెడ్పీ సీఈ.ఓ పురుషోత్తం, మహబూబాబాద్ ఆర్.డి.ఓ కృష్ణవేణి, పౌర సరఫరాల అధికారి ప్రేమ్ కుమార్, వ్యవసాయ అధికారి విజయ నిర్మల, పంచాయతీ అధికారి హరిప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా మంత్రులు మాట్లాడుతూ రాష్ట్రంలో అర్హులైన ప్రతీ ఒక్కరికీ రేషన్ కార్డులు, రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాలు అందే వరకు ఈ ప్రక్రియ కొనసాగుతుందని తెలిపారు. అర్హులైన చిట్ట చివరి వ్యక్తికి పథకాలు అందచేయు కార్యక్రమం కొనసాగుతూనే వుంటుందని, ఇప్పుడు కొత్త రేషన్ కార్డుల జాభితాలో పేర్లు రాని వారు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని స్పష్టం చేశారు. కుల, సామాజిక, ఆర్థిక సర్వే, పాత రేషన్ కార్డుల ఆధారంగా పేర్లు నమోదు చేయడం జరిగిందని ఆయన పేర్కొన్నారు. వీటిల్లో ఎవరైనా పేర్లు రాని వారుంటే ఈ నెల 21వ తేది నుండి జరిగే గ్రామ సభలలో దరఖాస్తు చేసుకోవాలని మంత్రులు తెలిపారు.దరఖాస్తు చేసుకున్న ప్రతి అర్హుడికి పథకాలు అందజేస్తామని, ఇప్పుడు రాలేదని ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని వారు స్పష్టం చేశారు. రాష్ట్రంలో అర్హులైన అందరికి రేషన్ కార్డులు అందజేయాలన్నదే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని, అసత్య ప్రచారాలను ప్రజలు నమ్మొద్దని మంత్రులు వివరించారు.

# ప్రతీ ఒక్కరూ బాధ్యతాయుతంగా ట్రాఫిక్ నియమాలు పాటించాలి

**-విద్యార్థులకు రోడ్డు సేఫ్టీ, భద్రత ట్రాఫిక్ జాగ్రత్తలపై అవగాహన కల్పించిన లిజిల్లా రవాణాశాఖ అధికారులు**






**మహబూబాబాద్ బ్యూరో, జనవరి 18, ( తరంగాలు)**
రోడ్డు భద్రత మాసోత్సవాలను పురస్కరించుకొని మహబూబాబాద్ పట్టణంలోని కేంద్రీయ విద్యాలయం స్కూల్ విద్యార్థులకు కు రోడ్ సేఫ్టీ, భద్రత,ట్రాఫిక్ నియమాలు పాటించవలసిన జాగ్రత్తలపై జిల్లా రవాణా శాఖ అధికారులు అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ట్రాఫిక్ నిబంధనలు పక్కగా పాటించడం, జీబ్రా క్రాసింగ్ లను వినియోగించడం, ట్రాఫిక్ సిగ్నల్ అనుసరించడం, వాహనాలను ఓవర్టేక్ చేయడం, రోడ్డు ప్రమాదాల నివారణకు పక్కాగా పాటించవలసిన అంశాలు సీట్ బెల్ట్, హెల్మెట్ ధరించడం, మద్యం సేవించి వాహనాలు నడపడం, అధిక దూరం ప్రయాణించినప్పుడు విశ్రాంతి తీసుకోవడం, శీతాకాలం వర్షాకాలం లలో రోడ్డుపై ప్రయాణించే సమయాలలో తీసుకోవలసిన జాగ్రత్తలు, తదితర అంశాలపై పిల్లలకు అవగాహన కల్పించారు. జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాలు, తేదీ జనవరి 1 నుండి 31, వరకు ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ప్రతీఒక్కరు బాధ్యతయూతంగా ట్రాఫిక్ రూల్స్ పాటించాలని మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్స్ ఎం.సాయి చరణ్, వెంకట్ రెడ్డి, అన్నారు.ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపల్ తదితరులు పాల్గొన్నారు.

# మైనారిటీ అభ్యర్థులకు ఉచిత కోచింగ్ దరఖాస్తు పొడగింపు.

**జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి బి. శ్రీనివాస రావు.**

**మహబూబాబాద్,బ్యూరో జనవరి.18 (తరంగాలు)**
తెలంగాణ రాష్ట్ర మైనారిటీస్ స్టడీ సర్కిల్ (టీజీ ఎమ్మెసి), హైదరాబాద్ వారు గ్రూప్స్ I, II, III, IV, రైల్వే రిక్రూట్మెంట్ బోర్డ్, స్టాఫ్ సెలక్షన్ కమిషన్, బ్యాంకింగ్ మొదలైన వివిధ పోటీ పరీక్షలకు సంబంధించి (4) నెలల బేసిక్ ఫౌండేషన్ కోర్సును మహబూబాబాద్ జిల్లాల్లోని అర్హులయిన మైనారిటీ అభ్యర్థులకు ఉచిత కోచింగ్ కోసం దరఖాస్తు చేసుకోవటానికి తేదీ: 15, ఫిబ్రవరి 2025 వరకు పొడిగించడం జరిగిందని మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి బి.శ్రీనివాస రావు నేడు ఒక ప్రకటనలో తెలిపారు.అర్హత గల మైనారిటీ అభ్యర్తులు (ముస్లిములు, క్రైస్తవులు, బౌద్ధులు, సిక్కులు, జైనులు, పార్శీలు) అవసరమైన విద్యార్హత సర్టిఫికెట్లు జతపరచిన తమ దరఖాస్తులను నూతన కలెక్టర్ ఆఫీసు భవన సముదాయములో ( ఐ డి ఓ సి ) మొదటి అంతస్థు ఎఫ్-17 లోని జిల్లా మైనారిటీస్ సంక్షేమ శాఖ, మహబూబాబాద్ నందు తేదీ: 15, ఫిబ్రవరి 2025లోపు సమర్పించవలెనని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. వివరాలకు ఫోన్ నంబర్ 9182540680, 9573769507 ను కార్యాలయ పని వేళలలో సంప్రదించగలరని అన్నారు.

# టిపిసిసీ ప్రధాన కార్యదర్శి పోత్నక్ ప్రమోద్ కుమార్ భార్య రోజా అనారోగ్యంతో మృతి

**-పలువురు ప్రముఖుల సంతాపం**



**ఆలేరు ఆర్సీ, జనవరి 18(తరంగాలు):**
యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి పట్టణం మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ ఫ్లోర్ లీడర్,తెలంగాణ రాష్ట్ర ప్రదేశ్ కాంగ్రెసు కమిటీ ( టిపిసిసీ ) ప్రధాన కార్యదర్శి , సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు , పోత్నక్ ప్రమోద్ కుమార్ భార్య రోజా అనారోగ్యంతో హైదరాబాద్ హాస్పిటల్ లో మరణించారు. వారి అంత్యక్రియలు తేదీ:19 - 01 - 2025 ఆదివారం రోజు మధ్యాహ్నం భువనగిరి పట్టణంలో జరుగుతాయని వారి కుటుంబ సభ్యులు తెలిపారు . వారి ఆత్మకు శాంతి కలగాలని , వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సంతాపం తెలియజేస్తూన్న ప్రముఖ నాయకులు.

# పట్టాదారు పాస్ బుక్ కలిగిన ప్రతి ఒక్కరికి రైతు భరోసాను వర్తింపజేయాలి

**-జిల్లా అదనపు కలెక్టర్ జి సంధ్యారాణి**





**వరంగల్ ప్రతినిధి,జనవరి 18,తరంగాలు :**
తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టే రైతు భరోసా కార్యక్రమాన్ని జిల్లా అదనపు కలెక్టర్ జి సంధ్యారాణి శనివారం వరంగల్ జిల్లా కొత్త పేట, గ్రామాన్ని తనిఖీ చేశారు.వరంగల్ జిల్లా కొత్తపేటలో రైతు భరోసా పథకం టీం ను ఆకస్మికంగా తనిఖీ చేసి తనిఖీ చేస్తున్న తీరును పరిశీలించారు.ఈ తనిఖీలో భాగంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో రైతు భరోసా కార్యక్రమంలో భాగంగా గతంలో పట్టాదారు పాస్ బుక్ కలిగిన ప్రతి ఒక్కరికి రైతు భరోసాను వర్తింపజేశారని, కానీ ప్రస్తుత ప్రభుత్వం రైతులు పండించే పంట పొలాలకు మాత్రమే రైతు భరోసా వర్తించేలా నిబంధనలు రూపొందించడమైనదని, ప్రభుత్వ నిబంధనలు పాటిస్తూ ఎలాంటి అవకతవకలు జరగకుండా జాగ్రత్తగా సర్వ నిర్వహించాలని సర్వే టీం ను ఆదేశించారు.ఈ తనిఖీల్లో వరంగల్ తాసిల్దార్ ఇక్బాల్, సంబంధిత మండల అగ్రికల్చర్ ఆఫీసర్ , ఆర్ ఐ లు, సర్వేయర్, తదితరులు ఉన్నారు.

# గాజులరామారంలో గాయత్రి కేఫ్ ప్రారంభించిన కూన శ్రీశైలం గౌడ్



**కుత్బుల్లాపూర్ జనవరి 18(తరంగాలు)**
కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని గాజులరామారం లో గాయత్రి కేఫ్ ను మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర సీనియర్ నాయకులు కూన శ్రీశైలం గౌడ్ ప్రారంభించారు. ఈ ప్రారంభోత్సవంలో శ్రీనివాసరెడ్డి, ప్రవీణ్, ఇంద్రసేనారెడ్డి, యాంసాగర్, ట్రైసన్ తదితరులు పాల్గొన్నారు.

## తెలుగు జాతి కీర్తిని ప్రపంచం నలుమూల చాటిన తెలుగు వెలుగు నందమూరి తారక రామారావు



**శేరిలింగంపల్లి 18 జనవరి, తరంగాలు :** నేడు ఎన్టీఆర్ 29వ వర్ధంతి సందర్భంగా ఘన నివాళీలు అర్పించిన శేరిలింగంపల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వి.జగదీశ్వర్ గౌడ్, కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్,టిడిపి పొలిటీబ్యూరో సభ్యులు,ఎన్టీఆర్ లిటరేచర్ కమిటీ చైర్మన్ టిడి జనార్దన్, నర్సింహ రెడ్డి నేడు టీడీపీ వ్యవస్థాపకుడు,దివంగత మాజీ ముఖ్యమంత్రి ఎన్టీఆర్ వర్ధంతిని పురస్కరించుకుని మియపూర్ డివిజన్ పరిధిలోని మియపూర్ మెట్రో డిపో రోడ్డులోని త్రివేణి సర్కిల్ హుడా మయూరి నగర్ ఎన్టీఆర్ విగ్రహం వద్ద పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలుగు భాషకు,తెలుగు వారికి ఓ గుర్తింపు తీసుకొచ్చిన మహానాయకుడు ఎన్టీఆర్ గారు అని,నటుడిగా ప్రస్థానం మొదలుపెట్టి టాప్ హీరోగా తెలుగు సినీ పరిశ్రమను ఏలి అనంతరం ప్రజలకోసం రాజకీయాల్లోకి వచ్చి వారి సమస్యలు తెలుసుకొని సీఎంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని పరిపాలించి ఎంతోమందికి దైవంలా నిలిచారు,ఆయన మరణించి కొన్ని సంవత్సరాలు అవుతున్నా ఇప్పటికి ఆయన్ని తలుచుకుంటున్నామంటే ఆయన సాధించిన విజయాలు,చేసిన మంచి పనులు అలాంటివి అని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు కూన సత్యం గౌడ్,బలింగ్ యాదగిరి గౌడ్,ఉరిటి వెంకట్ రావు,మన్నెపల్లి సాంబశివరావు, కావూరి ప్రసాద్,నాగేశ్వరరావు,కనకమామిడి నరేందర్ గౌడ్,కొడాలి శ్రీధర్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రపంచంలో తెలుగు వారికి ప్రత్యేక గుర్తింపు తెచ్చిన వ్యక్తి నందమూరి తారక రామారావు



**కూకట్ పల్లి 18 జనవరి, తరంగాలు :** విశ్వవిఖ్యాత నటసర్వబౌమ నటరత్న ఏపీ మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ నందమూరి తారక రామారావు 29 వ వర్ధంతి సందర్భంగా వివేకానంద నగర్ చౌరస్తాలో ఉన్న ఎన్టీఆర్ విగ్రహానికి గొట్టుముక్కుల పెద్ద భాస్కర్ రావు, ఎర్రబెల్లి సతీష్ రావు తో కలిసి మాజీ కార్పొరేటర్ మాధవరం రంగారావు పూలమాల వేసి నివాళులు అర్పించారు. రంగారావు మాట్లాడుతూ నందమూరి తారక రామారావు ప్రపంచంలో తెలుగు వారికి ప్రత్యేక గుర్తింపు తెచ్చిన వ్యక్తి అని బడుగు బలహీన వర్గాలకు, యువతకి రాజకీయంగా గుర్తింపు తెచ్చిన వ్యక్తి అని పార్టీ పెట్టిన తొమ్మిది నెలల్లోనే అధికారంలోకి వచ్చి అనేక సంస్కరణలు పేదల గురించి తీసుకురావడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో వేముల ఆంజనేయులు, యశ్వంత్, రవీందర్రావు, శ్రీనివాస్ సాగర్, రామారావు, వాసు, జై, శ్రీనివాస్, సంతోష్, శ్రీరామ్, అఖిల్ తదితరులు పాల్గొన్నారు.

## ఈవీఎం గోదాములను పరిశీలించిన కలెక్టర్ డాక్టర్ సత్య శారదా






**వరంగల్,18 జనవరి, తరంగాలు :** వరంగల్ ఎనుమాముల వ్యవసాయ మార్కెట్ యార్డ్ లో జిల్లా గోదాములను జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా ఆదనవు కలెక్టర్ సంధ్యారాణి తో కలసి శనివారం పరిశీలించారు.కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ప్రతి నెలకు ఒకసారి నిర్వహించే సాధారణ తనిఖీలలో భాగంగా ఎనుమాముల వ్యవసాయ మార్కెట్ యార్డు లోని ఈవీఎం గోదాములను కలెక్టర్ తనిఖీ చేసి,ఈవీఎంలు భద్రపరిచిన స్ట్రాంగ్ రూమ్ గోదాంలకు సంబంధించిన రికార్డులు, కట్టుదిట్టమైన భద్రత చర్యలు, సీసీ కెమెరాల నిరంతర పర్యవేక్షణ గురించిన వివరాలను అధికారులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు.ఈ తనిఖీలో తహసీల్దార్ ఇక్బాల్, నాయబ్ తహసీల్దార్ రంజిత్, మార్కెట్ కార్యదర్శి నిర్మల తదితరులు పాల్గొన్నారు.

# ట్రాఫిక్ నిబంధనలపై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలి

**-ఎస్ఐ రాజేష్ రెడ్డి**
**-రోడ్డు భద్రత సూచనలపట్ల విద్యార్థులకు అవగాహన**





**చెన్నారావుపేట,18జనవరి,తరంగాలు:** ట్రాఫిక్ నిబంధనలపై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని ఎస్ఐ రాజేష్ రెడ్డి సూచించారు.శనివారం చెన్నారావుపేట మండలంలోని జయముఖి ఇంజనీరింగ్ కళాశాల ఆవరణలో పోలీసుల ఆధ్వర్యంలో రోడ్డు భద్రతపై విద్యార్థులకు అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమానికి చెన్నారావు పేట ఎస్ఐ రాజేష్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై రోడ్డు పై సురక్షితంగా ప్రయాణించడానికి సంబంధించిన ముఖ్యమైన సూచనలను విద్యార్థులకు తెలిపారు. పాదచారులు రోడ్డు దాటడం,ప్రయాణించే సమయంలో మాత్రమే జీబ్రా క్రాస్‌కి చేరుకుని,రోడ్డు దాటాలనీ,ఎక్కడి నుండి వస్తున్నా దారిలో సరైన దిశలో మాత్రమే జాగ్రత్తగా రోడ్డు దాటండని సూచించారు. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, హెల్మెట్ వినియోగం వల్ల గాయాలు నివారించవచ్చని తెలిపారు.ట్రాఫిక్ సిగ్నల్స్ పాటించాలని,ట్రాఫిక్ లైట్స్,రోడ్డు సంకేతాలు, సిగ్నల్స్ పాటించడం ద్వారా ప్రమాదాల బారి నుండి తప్పించుకోవచ్చున్నారు.మద్యం సేవించి వాహనం నడపరాదని,వేగవంతమైన డ్రైవింగ్,ఒత్తిడి ఉన్న చోట తొందరగా వెళ్లడం ప్రమాదకరమైందన్నారు. ప్రాపర్ బ్రేకింగ్ డిస్టెన్స్ కలిగి,సడలించి డ్రైవ్ చేయడం ఉత్తమమని,స్మార్ట్ ఫోన్ ఉపయోగం తగ్గించాలని అన్నారు.రోడ్డు మీద ప్రయాణం చేసేప్పుడు అన్ని వైపులా దృష్టి ఉండడం చాలా ముఖ్యమైందన్నారు. సెల్‌ఫోన్ ఉపయోగం చేసేటప్పుడు రోడ్డుపై దృష్టి కోల్పోవడం ప్రమాదాన్ని తేవవచ్చని అన్నారు. ప్రమాదాల పట్ల జాగ్రత్తగా ఉండాలని సూచించారు. సడన్ బ్రేకింగ్ లేదా ఇతర వాహనాలు అడ్డుగా రావడం వల్ల దుర్ఘటనలు జరగకుండా పిల్లల్ని వారి యొక్క తల్లిదండ్రులు ఎప్పటికప్పుడు మద్యం సేవిస్తున్నారా లేదా డ్రగ్స్ మత్తు పదార్థాలు లాంటివి ఏమైనా తీసుకుంటున్నారా అనే విషయాలు తెలుసుకోవాలని అన్నారు.కళాశాల కారస్పాండెంట్ చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ రోడ్డు భద్రత పెంచేందుకు అన్ని వర్గాల వారు జాగ్రత్త తీసుకోవాలని,విద్యార్థులు,పిల్లలు,టీనేజర్లు సహా ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రత నియమావలి పై అవగాహన కలిగి గమ్యస్థలాన్ని క్షేమంగా చేరాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో కళాశాల ఓఎస్డి చంద్రశేఖర్ రెడ్డి,కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ వీ జానకీ,వైస్ ప్రిన్సిపల్ ప్రొఫెసర్ పి శ్రీనివాసరావు, అకాడమిక్ డైరెక్టర్ డాక్టర్ హమీద్ పాషా,వివిధ విభాగాల అధిపతులు,ఫిజికల్ డైరెక్టర్ వెంగల్ రావు,అధ్యాపక బృందం,విద్యార్థులు పాల్గొన్నారు.

# అసత్య ప్రచారాలను ప్రజలు నమ్మొద్దు





**-సంక్షేమ పథకాలు నిరంతర ప్రక్రియ**
**-అర్హులైన ప్రతీ ఒక్కరికీ రేషన్ కార్డులు, రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాలు అందే వరకు ఈ ప్రక్రియ కొనసాగుతుంది**
**-మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, పొంగులేటి శ్రీనివాస రెడ్డి,తుమ్మల నాగేశ్వరరావు**

**వరంగల్, 18 జనవరి, తరంగాలు :** అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా అందిస్తామని,ఇదొక నిరంతర ప్రక్రియ అని రాష్ట్ర నీటి పారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, సమాచార పౌర సంబంధాల శాఖ, రెవెన్యూ, గృహ నిర్మాణ శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి, రాష్ట్ర వ్యవసాయ, జౌళి, మార్కెటింగ్, సహకార శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు.శనివారం హైదరాబాద్ నుండి నూతన రేషన్ కార్డులు జారీ, రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా తదితర పథకాలపై రాష్ట్ర మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, పొంగులేటి శ్రీనివాస రెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు, సీఎస్ శాంతి కుమారిలతో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో కలెక్టరేట్ సమావేశ మందిరం నుండి జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా, ఆదనవు కలెక్టర్ సంధ్యారాణి, డిఆర్డీఓ కౌసల్యాదేవి, జెడ్పి సీఈఓ రామిరెడ్డి, డి ఎస్ సి డిఓ కిష్టయ్య, డిఎఓ అనురాధ, బల్దియా అదనపు కమిషనర్ జోనా తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా మంత్రులు మాట్లాడుతూ రాష్ట్రంలో అర్హులైన ప్రతీ ఒక్కరికీ రేషన్ కార్డులు, రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాలు అందే వరకు ఈ ప్రక్రియ కొనసాగుతుందని తెలిపారు. అర్హులైన చిట్ట చివరి వ్యక్తికి పథకాలు అందచేయు కార్యక్రమం కొనసాగుతూనే వుంటుందని, ఇప్పుడు కొత్త రేషన్ కార్డుల జాభితాలో పేర్లు రాని వారు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని స్పష్టం చేశారు. కుల, సామాజిక, ఆర్థిక సర్వే, పాత రేషన్ కార్డుల ఆధారంగా పేర్లు నమోదు చేయడం జరిగిందని ఆయన పేర్కొన్నారు. వీటిల్లో ఎవరైనా పేర్లు రాని వారుంటే ఈ నెల 21వ తేది నుండి జరిగే గ్రామ సభలలో దరఖాస్తు చేసుకోవాలని మంత్రులు తెలిపారు.దరఖాస్తు చేసుకున్న ప్రతి అర్హుడికి పథకాలు అందజేస్తామని, ఇప్పుడు రాలేదని ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని వారు స్పష్టం చేశారు. రాష్ట్రంలో అర్హులైన అందరికి రేషన్ కార్డులుఅందజేయాలన్నదే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని, అసత్య ప్రచారాలను ప్రజలు నమ్మొద్దని మంత్రులు వివరించారు.

## తెలంగాణ సీఎం వాలీబాల్ టోర్నమెంట్ కప్ వాల్ పోస్టర్ ఆవిష్కరణ

**కూకట్ పల్లి జనవరి 18(తరంగాలు)** రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు వేం నరేందర్ రెడ్డి చేతుల మీదుగా కేపీహెచ్బీ కల్చర్,వెల్ఫేర్, స్పోర్ట్స్ అసోసియేషన్ అధ్యక్షుడు శేరి సతీష్ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన తెలంగాణ సీఎం వాలీబాల్ టోర్నమెంట్ కప్ వాల్ పోస్టర్ ని ఆవిష్కరించడం జరిగింది. వేం నరేందర్ రెడ్డి మాట్లాడుతూ శేరి సతీష్ రెడ్డిని అభినందిస్తూ క్రీడల పట్ల రాష్ట్ర ప్రభుత్వం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రత్యేక శ్రద్ధ వహించడం జరుగుతుంది అని చెప్పారు. ఈ కార్యక్రమంలో కూకట్పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు శేరి సతీష్ రెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు బి సంజీవరావు, ఏ బ్లాక్ ప్రెసిడెంట్ పి నాగిరెడ్డి , బి బ్లాక్ ప్రెసిడెంట్ తుమ్మా వేణు, అల్లాపూర్ డివిజన్ ప్రెసిడెంట్ మొయినుద్దీన్ , కెపిహెచ్బి డివిజన్ ప్రెసిడెంట్ తమ్మినేని ప్రవీణ్ కుమార్, నరసింహ,కొండల్ రెడ్డి, రేష్మ, కుమ్మ బాబూ, రాజు ముదిరాజ్, శ్రీధర్ చారి, గిరి నాయుడు, తదితరులు పాల్గొన్నారు.



# ఆర్థిక అక్షరాస్యత పైన అవగాహన పొందడం ప్రతిఒక్కరి భాధ్యత





**-వరంగల్ జిల్లా లీడ్ బ్యాంక్ మేనేజర్ హవేలి రాజు**

**చెన్నారావుపేట,జనవరి 18, తరంగాలు:** ఆర్థిక అక్షరాస్యత పైన అవగాహన పొందడం ప్రతిఒక్కరి భాధ్యత అని వరంగల్ జిల్లా లీడ్ బ్యాంక్ మేనేజర్ హవేలి రాజు అన్నారు.శనివారం వరంగల్ జిల్లా,చెన్నారావుపేట మండలం, లింగాపురం గ్రామ మహిళ సమఖ్య కార్యాలయంలో శ్రీ ధరణి స్వచ్ఛంద సేవా సంస్థ చైర్మన్ కల్లెపు శోభారాణి ఆధ్వర్యంలో రిజర్వ్ బ్యాంక్ అఫ్ ఇండియా వారి సహకారంతో స్థానిక స్వయం సహాయక సంఘాల మహిళలకు, రైతులకు, వ్యాపారులకు, యువకులకు, విద్యార్థులకు ఆర్థిక అక్షరాస్యత పైన అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా యూనియన్ బ్యాంక్ వరంగల్ జిల్లా లీడ్ బ్యాంక్ మేనేజర్ హవెలి రాజు, నర్సంపేట కెనరా బ్యాంక్ మేనేజర్ శ్రీదర్, మండల అసిస్టెంట్ ప్రాజెక్ట్ మేనేజర్ ఈశ్వరయ్య హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎల్.డి.ఏం. హవేలీ రాజు మాట్లాడుతు బ్యాంక్ లో ఖాతా తీసుకోవడం మన హక్కు సంపాదించుకున్న డబ్బులను సురక్షితంగ పొదుపు చేసుకోవడం ద్వార ఆర్ధికంగా అభివృద్ధి చెందడానికి ఎన్నో రకాల ఆదాయ మార్గాలు ఉన్నాయన్నారు.తస్మత్ జాగ్రత్త ప్రజలారా ముఖ్యంగ ప్రస్థత నేటి సమాజంలో సైబర్ నేరగాళ్లు ఎక్కువయ్యారు. చాలా తెలివిగ అమాయకులను, యువకులను, విద్యార్థులతో పాటు మేదావులను సైతం బురిడికొట్టించి సులభంగా తమ ఖాతాల నుండి డబ్బును ఖాళీ చేస్తున్నారు.మీకు ఏ బ్యాంక్ నుండైన ఎలాంటి కాల్స్ రావు అలా వచ్చిన ఎలాంటి ఓ.టి. పి. నెంబర్ అడగరు అది కేవలం సైబర్ నేరగాళ్ల పనేనని గుర్తుంచుకోవాలన్నారు.లోన్ ఆప్ లంటు ఈ మధ్య కాలంలో స్మార్ట్ ఫోన్ ఉన్నవారికి పదే, పదె తారస పడుతున్నాయి అలాంటి ఆప్ లను ఎప్పుడు నమ్మకూడదు కాబట్టి అందరు ఆర్థిక అక్షరాస్యత పైన మరియు సైబర్ నెరల పైన తప్పకుండ అవగాహన కలిగి వుండాలని ఆయన అన్నారు. అనంతరం యూనియన్ బ్యాంక్ వరంగల్ జిల్లా ఎఫ్.ఎల్.సి. కో'ఆర్డనేటర్ భాస్కర చారి మాట్లాడుతు అందరు ఆర్థిక అక్షరాస్యత పైన పూర్తి స్థాయిలో అవగాహన కలిగి ఉండాలని, సామాజిక భద్రత పథకాలైన, ప్రధాన మంత్రి సురక్ష బీమా యోజన మరియు ప్రధాన మంత్రి జీవనజ్యోతి బీమా యోజన, అటల్ పెన్షన్ యోజన, సిబిల్ స్కోర్, సుకన్య సమృద్ధి యోజన, పి. ఎం. ఇ. జి. పి, ఎన్. బి. ఎఫ్. సి, ఫిక్సిడ్ /టర్మ్, డిపాసిట్ అకౌంట్స్, రిక్యూరింగ్ డిపాజిట్ అకౌంట్, కరెంట్ అకౌంట్స్, బి. ఎస్.బి.డి, టాక్స్ లిబిలిటీ ఆఫ్ ఎఫ్డి /ఆర్డి ఆకౌంట్స్, అకౌంట్ ఓపెనింగ్ అండ్ హౌ టూ డూ ట్రాన్సక్షన్స్, కే. వై. సి, నెట్ బ్యాంకింగ్, మొబైల్ బ్యాంకింగ్, ఇ-వాల్లేట్స్, యూ. పి. ఐ/ యూ. ఎస్. ఎస్. డి.,/ఎ. ఇ. పి. ఎస్, లాకర్ ఫెసిలిటీ, లోన్ ఫెసిలిటీ, గవర్నమెంట్ స్కిమ్స్,సబ్సిడీ, గ్రీవెన్సీ రిడ్రస్స, ఆర్. బి - ఐ. ఒ. ఎస్, 2021, పేమెంట్స్ అండ్ సెటిల్మెంట్స్ ఇన్ ఇండియా, ఎన్.ఇ.ఎఫ్.టి, ఆర్. టి. జి. ఎస్,ఐ.ఎం.పి.ఎస్, బి.బి.పి. ఎస్, ఎన్.ఇ.టి.సి ఫాస్ట్ టాగ్ పథకాల పైన పూర్తి స్థాయిలో అవగాహన కల్పించారు. అనంతరం నర్సంపేట బ్రాంచ్ కెనరా బ్యాంక్ మేనేజర్ శ్రీదర్ మరియు మండల అసిస్టెంట్ ప్రాజెక్ట్ మేనేజర్ ఈశ్వరయ్య మాట్లాడుతు సైబర్ మోసాల పట్ల బ్యాంక్ ఖాతాదారులందరు అప్రమత్తంగా ఉండాలని, సైబర్ శాఖ ఏర్పాటు చేసిన టోల్ ఫ్రీ నెంబర్ 1930 గుర్తుపెట్టుకోవాలని మరియు డబ్బు సంపాదించుకోవడం ఎంత ముఖ్యమో, దాచుకోవడం ఎంత ముఖ్యమో, కాపాడుకోవడం కూడా అంతే ముఖ్యమని బ్యాంకు సంబంధిత ఓ.టీ.పీ, పిన్ మరియు వ్యక్తిగత అకౌంట్ వివరాలు ఎవరితోనూ పంచుకోవద్దని, లింకులను నొక్కడం ఫార్వర్డ్ చేయడము చెయ్యకూడదని, సోషల్ మీడియాలో వ్యక్తిగత పోస్టులు పెట్టేముందు చాలా వరకు తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.సైబర్ నేరగాళ్ల చేతిలో మోసపోయిన బాధితులు గోల్డెన్ అవర్ ని గుర్తుకు చేసుకొని వెంటనే 1930 నెంబర్ కి ఉచితంగానె కాల్ చేసి న్యాయం పొందవచ్చు అన్నారు. ఈ కార్యక్రమంలో సి.సి. శ్రీలత, వి. ఓ. ఎ. లు అనిత, శ్రీలత, సి.ఎ. అశోక్, రైతు సంఘం అధ్యక్షుడు సురేష్, కార్యదర్శి రాజు సభ్యులు ఉపేందర్, కుమారస్వామి, మల్లన్న సంస్థ ఫీల్డ్ కో'ఆర్డినేటర్ ఈదునూరి రమేష్, ప్రాజెక్ట్ కో'ఆర్డినేటర్ ముబీన్ ఖాన్, ఫీల్డ్ ఆఫీసర్లు కీర్తన, స్పందన, కళాకారులు రాజేందర్, సాంబరాజు మరియు పెద్ద ఎత్తున గ్రామ మహిళలు, రైతులు, యువకులు, విద్యార్థులు పాల్గన్నారు.

# అమ్మ ఆదర్శ పాఠశాలల పనులు గడువులోగా పూర్తి చేయాలి

**-వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా**




**వరంగల్ ప్రతినిధి,జనవరి18,తరంగాలు :** అమ్మ ఆదర్శ పాఠశాలల పనులు గడువులోగా పూర్తి చేయాలని వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా సంబంధిత అధికారులకు సూచించారు.జిల్లా కలెక్టర్ కార్యాలయంలో శనివారం అమ్మ ఆదర్శ పాఠశాలల పనులపై జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద రివ్యూ సమావేశం నిర్వహించారు.ఈ సమీక్ష సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో అమ్మ ఆదర్శ పాఠశాలల పనుల పురోగతిపై అదనపు కలెక్టర్ జి సంధ్యారాణి, డిఆర్ఓ విజయలక్ష్మి తో పాటు సంబంధిత శాఖ అధికారి, డి ఈ ఓ మరియు ఎంఈఓ లతో సమీక్ష నిర్వహించారు.జిల్లాలో అమ్మ ఆదర్శ పాఠశాలలో పనులు పూర్తి అయి ఎంబిల తో పాటు పనులలో పూర్తయిన పనులకు ముందు తర్వాత ఫోటోలు తీసి జియో టాకింగ్ చేసి ఫోటోతో పాటు ఎం బి లు అడ్మినిస్ట్రేషన్ మంజూరుకి ఇవ్వాల్సిందిగా సంబంధిత అధికారులను ఆదేశించారు.జిల్లాలో మొత్తం మంజూరైన పనులు 1208 కు గాను 199 పనులు పెండింగ్ లో ఉన్నాయని, మిగతా పనులు పూర్తి అయ్యాయని, పెండింగ్ పనులను రెండు రోజుల్లో పూర్తిచేసి ఎంబీలతో పాటు పనులకు ముందు తర్వాత ఫోటోలు తీసి జియో టాకింగ్ చేసిన ఫోటోలతో పాటు ఎం బి లు అడ్మినిస్ట్రేషన్ మంజూరుకి ఇవ్వాల్సిందిగా సంబంధిత అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ జి సంధ్యారాణి డిఆర్ఓ విజయలక్ష్మి డిఇఓ జగదీశ్వర్, ఇ ఇ పి ఆర్ ఇజ్జగిరి, అమ్మ ఆదర్శ పాఠశాలల ప్లానింగ్ కో-ఆర్డినేటర్ విజయ్ కుమార్,సంబంధిత మండలాల ఎంఈఓ లు ఏఈలు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# మహిళ కాంగ్రెస్ లో సభ్యత్వం ఆధారంగానే పదవులు

**-మహిళా కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షురాలు మొగిలి సునీతరావు**



**కుత్బుల్లాపూర్ జనవరి 18(తరంగాలు)** మహిళ కాంగ్రెస్ లో సభ్యత్వం ఆధారంగానే పదవులు కట్టబెడుతున్నట్లు మహిళా కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షురాలు మొగిలి సునీతారావు స్పష్టం చేశారు. శనివారం షాపూర్ నగర్ లోని శుభం హెూటల్ మహిళా కాంగ్రెస్ మేడ్చల్ జిల్లా కమిటీ అధ్యక్షురాలు రాజనోళ్ల లక్ష్మీ అధ్యక్షతన సమావేశం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కమిటీ నియామకాలను ఆమె ప్రకటించారు. ఈ సందర్భంగా పలువురికి నియామక పత్రాలను అందజేశారు. అనంతరం సునీతారావు మాట్లాడుతూ మహిళలు కష్టపడితేనే కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిందన్నారు కష్టపడి పని చేసిన మహిళలకు పిసిసితో పాటు ప్రభుత్వ నామినేటెడ్ పదవులను కేటాయించాలని కోరారు. రాష్ట్ర మహిళా కాంగ్రెస్ ఆధ్వర్యంలో 30 మంది మహిళల జాబితాను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్లకు అందజేసినట్లు ఆమె తెలిపారు. మహిళలకు సముచిత స్థానం కల్పిస్తారని ఆశిస్తున్నట్లు ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మహిళా కాంగ్రెస్ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు చింతల నిర్మలారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా మహిళా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శులుగా జాజాల రమ్య, మెరుగు సునీత, జిల్లా ఉపాధ్యక్షురాలుగా జ్యోతి, జిల్లా సంయుక్త కార్యదర్శిగా శోభారాణి, దమ్మాయిగూడ మున్సిపల్ అధ్యక్షురాలిగా జూపల్లి శోభారాణి, దుండిగల్ మున్సిపల్ అధ్యక్షురాలిగా ఖనీస్ ఫాతిమా కొంపల్లి మున్సిపల్ అధ్యక్షురాలిగా మాధవి, ఏ బ్లాక్ మహిళా అధ్యక్షురాలు రామగల్ల రమాదేవి, బి బ్లాక్ అధ్యక్షురాలు సంధ్యరాణి,121 డివిజన్ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు తూర్పటి కృష్ణవేణి,114 మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు పొన్నం రజిత, 116 డివిజన్ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు జోజమ్మ,115 డివిజన్ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు మారుతి,117 డివిజన్ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు భారతమ్మ,118 డివిజన్ అధ్యక్షురాలు జ్యోతి,119 డివిజన్ అధ్యక్షురాలు విజయ లక్ష్మి, కుత్బుల్లాపూర్ బి బ్లాక్ అధ్యక్షురాలిగా సొంటీరెడ్డి చైతన్య రెడ్డి, కుత్బుల్లాపూర్ బి బ్లాక్ ఉపాధ్యక్షురాలుగా యాస్మీన్ బేగం, 129 డివిజన్ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు అమ్మాజిలకు నియామక పత్రాలను అందజేశారు.

# అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే





**నారాయణఖేడ్,జనవరి 18 (తరంగాలు)** నారాయణఖేడ్ మున్సిపాలిటీలోని 3,4 మరియు 9వ వార్డులలో టియుఐ ఎఫ్ డిసి నిధులు రూ,50,00,000లతో నిర్మించనున్న సిసి రోడ్లు,మురికికాలువల నిర్మాణానికి శనివారం నారాయణఖేడ్ ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి శంకుస్థాపన నిర్వహించారు.పాత కార్యాలయం 3&4 వార్డులలో,9వ వార్డు సాయిబాబా మందిరం వద్ద శంకుస్థాపన నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నారాయణఖేడ్ మున్సిపల్ పట్టణాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తాము అన్నారు.ఖేడ్ అభివృద్ధిని గత బిఆర్ఎస్ పాలకులు విస్మరించారు కాబట్టి ఎటువంటి అభివృద్ధికి నోచుకోలేదు అన్నారు.పట్టణం చుట్టు ఏర్పాటు చేయనున్న బైపాస్ రోడ్లవల్ల పట్టణంలో ట్రాఫిక్ సమస్య తగ్గడమే కాకుండా, రోడ్ల ఏర్పాటుతో పేదల భూములకు ధరలు పెరుగుతాయి అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వంలో నారాయణఖేడ్ పట్టణాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేసి ప్రతి కాలనీలో సిసి రోడ్లు మరియు మురికి కాలువలను నిర్మిస్తామన్నారు.అదేవిధంగా ఖేడ్ పట్టణంలో తాగునీటి సమస్య లేకుండా శాశ్వత పరిష్కారం చేస్తామన్నారు.మున్సిపల్ అభివృద్ధికి ప్రతిఒక్కరు సహకరించాలన్నారు.ఈ సందర్బంగా కాలనీ వాసులు ఎమ్మెల్యేను శాలువాలతో సన్మానించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ జగ్జీవన్, మున్సిపల్ చైర్మన్ ఆనంద్ స్వరూప్ షెట్కర్,వైస్ చైర్మన్ దారం శంకర్, కౌన్సిలర్లు వివేకానంద, రాజేష్,మాజీద్, నర్సింలు, హనుమండ్లు,సద్దాం, రామకృష్ణ,నాయకులు ఈశ్వరప్ప,వీరన్న, వెంకటేష్,నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# గోకుల రామం లో జరిగిన రాపత్తు సేవ కార్యక్రమంలో పాల్గొన్న ప్రజాప్రతినిధులు...





**భద్రాచలం: జనవరి 18(తరంగాలు)** భద్రాచలం శ్రీ సీతారామచంద్ర స్వామి వారు హరిచంద్ర నాయక్ ఆధ్వర్యంలో నిర్వహించబడిన రాపొత్తు సేవ నిమిత్తం గుండాల ఎంపిటిసి గొంగడి వెంకటరామిరెడ్డి గారు పురుషోత్తపట్నం సర్పంచ్ బుద్ధ ఆదినారాయణ గారు , ఈరోజు శ్రీ సీతారామచంద్రస్వామి వారిని దర్శించుకొని తీర్థ ప్రసాదాలు స్వీకరించడం జరిగింది. స్వామి వారి పూజ కార్యక్రమాలు అనంతరం భరతనాట్యం కూచిపూడి వంటి సాంప్రదాయ నృత్యాలతో వచ్చిన భక్తులను అలరింప చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో స్థానిక గ్రామస్తులు మరియు భద్రాచలం నుంచి వచ్చిన రాముల వారి భక్తులు ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.

# రైతు బీమా వోచర్ అందచేసిన మాజీ ఎమ్మెల్యే



**నారాయణఖేడ్,జనవరి 18(తరంగాలు)** పెద్దశంకరంపేట మండలంలోని గోపని వెంకటాపురం గ్రామానికి చెందిన చెన్నయి నర్సింలు ఇటీవల మరనిచింనందున మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రవేశ పెట్టిన రైతుబీమా పథకం ద్వారా మంజూరైన 5 లక్షల రూపాయల వోచర్ ను శనివారం మాజీ ఎమ్మెల్యే ఎం. భూపాల్ రెడ్డి మృతుడి భార్య సుజాతకు అందజేశారు.ఈ కార్యక్రమంలో కోణం అంజయ్య,గోపని సాయిలు,అంబారెడ్డి, వెంకట్ నాయక్,కిషన్ నాయక్ తదితరులు ఉన్నారు.



# వీరమల్లు మాట వినాలి..

17వ శతాబ్దపు మొఘల్ సామ్రాజ్యం నేపథ్యంలో, అగ్ర కథానాయకుడు పవన్‌కల్యాణ్ చారిత్రక యోధుడి పాత్రలో నటిస్తున్న పీరియాడిక్ చిత్రం 'హరిహర వీరమల్లు'. ప్రస్తుతం చిత్రీకరణ తుదిదశకు చేరుకుంది. మరోవైపు నిర్మాణానంతర కార్యక్రమాలు కూడా మొదలయ్యాయి. పవన్‌కల్యాణ్ అభిమానులు ఎంతో ఆతృతగా ఎదురుచూస్తున్న ఈ సినిమా మార్చి 28న ప్రేక్షకుల ముందుకురానుంది. ఈ నేపథ్యంలో మ్యూజికల్ ప్రమోషన్స్‌కు శ్రీకారం చుట్టారు. శు క్రవారం 'మాట వినాలి..' అనే గీతాన్ని విడుదల చేశారు. ఈ పాటను పవన్‌కల్యాణ్ స్వయంగా ఆలపించారు. కీరవాణి స్వరాల్ని అందించిన ఈ గీతాన్ని పెంచల్‌దాస్ రచించారు. 'వినాలి..వీరమల్లు మాట చెప్తే వినాలి' అంటూ తెలంగాణ మాండలికంలో మొదలైన ఈ పాట జానపద శైలిలో సాగుతూ ఆకట్టుకుంది. జీవితంలో ఆశావహ దృక్పథాన్ని అలవర్చుకోవాలని, ధర్మాన్ని పాటించాలనే సందేశంతో ఈ పాట శ్రోతల్ని మెప్పించేలా ఉంది. అటవీ నేపథ్యంలో చిత్రీకరించిన విజువల్స్ ఆకట్టుకున్నాయి. పాన్ ఇండియా స్థాయిలో ఐదు భాషల్లో ఈ చిత్రాన్ని విడుదల చేయబోతున్నారు. ఈ చిత్రానికి సినిమాటోగ్రఫీ: మనోజ్ పరమహంస, జ్ఞానశేఖర్ వీఎస్, సంగీతం: ఎం.ఎం.కీరవాణి, ఆర్ట్: తోట తరణి, సమర్పణ: ఏ.ఎం.రత్నం, నిర్మాత: దయాకర్ రావు, దర్శకత్వం: క్రిష్, జ్యోతికృష్ణ.



# ఓటీటీలోకి 'విడుదల పార్ట్ 2'.. స్ట్రీమింగ్ ఎప్పుడంటే?

తమిళ కథానాయకుడు విజయ్ సేతుపతి , మంజు వారియర్ జంటగా నటించిన తాజా చిత్రం విడుదల పార్ట్ 2 . ఈ సినిమాకు వెట్రి మారన్ దర్శకత్వం వహించగా.. కమెడియన్ సూరి కీలక పాత్రలో నటించాడు. 'విడుదల' చిత్రానికి కొనసాగింపుగా వచ్చిన ఈ చిత్రం డిసెంబర్ 20న ప్రేక్షకుల ముందుకు వచ్చి బాక్సాఫీస్ వద్ద యావరేజ్‌గా నిలిచింది. ఫస్ట్ పార్ట్ హిట్టు అవ్వడంతో భారీ అంచనాలతో పోయిన ప్రేక్షకులకు ఈ చిత్రం నిరాశ పరిచింది. అయితే రిలీజై నెల కూడా కాకుండానే ఈ చిత్రం ఓటీటీలోకి రాబోతుంది.ప్రముఖ ఓటీటీ వేదిక అమెజాన్ ప్రైమ్ వీడియోలో ఈ చిత్రం జనవరి 19 నుంచి తెలుగుతో పాటు తమిళం భాషల్లో స్ట్రీమింగ్ అవ్వబోతున్నట్లు చిత్రబృందం తెలిపింది. ఈ సందర్భంగా కొత్త పోస్టర్‌ను పంచుకుంది. ఈ సినిమా కథ విషయానికి వస్తే.. కానిస్టేబుల్ కుమరేశన్ (సూరి) ఇచ్చిన క్లూతో ప్రజదళం నాయకుడు పెరుమాళ్ అలియాస్ మాస్టార్ (విజయ్ సేతుపతి)ని పోలీసులు అరెస్ట్ చేస్తారు. దీంతో పార్ట్ 1 కథం ముగుస్తుంది. అయితే అక్కడినుంచే పార్ట్ 2 ప్రారంభం అవుతుంది. స్కూల్ పిల్లలకు పాఠాలు చెప్పుకునే పెరుమాళ్ జమీందారి వ్యవస్థకు ఎందుకు అడ్డం తిరిగాడు. ఈ క్రమంలోనే అతడు నాయకుడిగా ఎలా మారాడు. అతడి జీవితంలోకి మహాలక్ష్మి (మంజు వారియర్) ఎలా వచ్చింది. తనను పట్టించిన కానిస్టేబుల్ కుమరేశన్ చివరకు ఏం చేశాడు అనేది తెలియాలంటే సినిమా చూడాల్సిందే.



# క్షమించండి సార్..

### సైఫ్ అలీఖాన్‌కు క్షమాపణలు చెప్పిన నటి ఊర్వశీ రౌతేలా

బాలీవుడ్ నటుడు సైఫ్ అలీఖాన్‌కి క్షమాపణలు తెలిపింది నటి ఊర్వశీ రౌతేలా. నేను మీ గురించి ఇలా మాట్లాడినందుకు సిగ్గుపడుతున్నాను అంటూ సోషల్ మీడియాలో ఒక పోస్ట్ పెట్టింది. సైఫ్ అలీఖాన్ మీద దుండగులు దాడి జరిపిన విషయం తెలిసిందే. గత గురువారం తెల్లవారుజామున ముంబై బాంద్రాలోని ఆయన నివాసంలోకి చొరబడిన దుండగుడు కత్తితో సైఫ్‌పై దాడి చేశాడు. దీంతో ప్రస్తుతం ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు సైఫ్. అయితే సైఫ్ ఘటనపై బాలీవుడ్ సినీ ప్రముఖులతో పాటు రాజకీయ నాయకులు స్పందిస్తున్నారు. ఆయన త్వరగా కోలుకోవాలని కోరుకుంటున్నారు. అయితే ఈ విషయంపై నటి ఊర్వశీ రౌతేలా మీడియాతో స్పందిస్తూ.. సైఫ్‌పై దాడి దురదృష్టకరం. నేను ప్రస్తుతం డాకు మహారాజ్ సక్సెస్ మూడ్‌లో ఉన్నాను. ఇప్పట ివరకు రూ.105కోట్లు వసూళ్లు సాధించింది. ఈ సినిమా సక్సెస్ అయినందుకు మా అమ్మ నాకు డైమండ్ రింగ్ గిఫ్ట్‌గా ఇచ్చింది. మా నాన్న రోలెక్స్ వాచ్ గిఫ్ట్‌గా ఇచ్చాడు. అయితే వీటిని ధరించాలంటే ఎవరైన దాడి చేస్తారేమో అని ఇప్పుడు భయమేస్తుంది. అంటూ చెప్పుకోచ్చింది. అయితే రింగ్ ఇచ్చిందంటూ మీడియాకి చూపించడం.. అలాగే ఈ వ్యాఖ్యలు తీవ్ర వివాదానికి దారి తీశాయి. సైఫ్ అలీఖాన్ చావు బతుకుల మధ్య ఉంటే నువ్వు ఏం మాట్లాడుతున్నావు అంటూ ఊర్వశీపై నెటిజన్లు దుమ్మెత్తిపోశారు. దీంతో తాజాగా ఈ విషయంపై ఊర్వశీ సైఫ్‌కు క్షమాపణలు తెలిపింది. సైఫ్ సర్ ఈ సందేశం మీకు అందుతుందని ఆశిస్తున్న. మీ గురించి మాట్లాడే క్రమంలో నేను ప్రవర్తించిన తీరుపై నాకు సిగ్గుగా ఉంది. ఈ విషయంలో మీకు క్షమాపణలు తెలుపుతున్నా. ఇంటర్వ్యూ ఇచ్చే టైంలో మీపై జరిగిన దాడి ఎంత సీరియస్ అనేది నాకు పూర్తిగా తెలియదు. నేను ఒక సినిమా సక్సెస్‌లో మూడ్‌లో ఉండి.. ఆ సినిమాకి వచ్చిన గిఫ్ట్‌ల గురించి మాట్లాడాను ఈ విషయంలో సిగ్గుపడుతున్నా అంటూ ఉర్వశీ రాసుకోచ్చింది.

# ఆ హీరో ఎప్పటికీ నాకు ప్రత్యేకమే..

### ఊహించని పేరు చెప్పిన త్రిష



చెన్నై చంద్రం త్రిష గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. ఒకప్పుడు తెలుగులో హీరోయిన్ గా రాణించింది. దాదాపు అందరు స్టార్ హీరోల సినిమాల్లో నటించి ఎన్నో సూపర్ హిట్స్ అందుకుంది. చిరంజీవి, వెంకటేష్, బాలకృష్ణ సరసన త్రిష. మహేష్ బాబు, పవన్ కళ్యాణ్, ఎన్టీఆర్ లతో కూడా నటించి మెప్పించింది. తెలుగులోనే కాదు తమిళ్ లోనూ సినిమాలు చేసి ప్రేక్షకులను ఆకట్టుకుంది. అక్కడ కూడా సూపర్ హిట్ సినిమాల్లో నటించింది. కమర్షియల్ సినిమాలే కాదు లేడీ ఓరియెంటెడ్ సినిమాల్లోనూ నటించి ఆకట్టుకుంది. ఈ మధ్య కాలంలో త్రిష టాలీవుడ్ కు దూరంగా ఉంటుంది. ఎక్కువగా ఆమె తమిళ్ సినిమాల పైనే ఫోకస్ పెట్టింది. ప్రస్తుతం చేతినిండా సినిమాలతో ఫుల్ బిజీగా అంది త్రిష.తమిళ్ లో త్రిష వరుసగా సినిమాలను లైనప్ చేసింది. ఇప్పటికే అజిత్ సినిమాతో ప్రేక్షకుల ముందుకు రానుంది. అలాగే తెలుగులో మెగాస్టార్ చిరంజీవి సరసన నటిస్తుంది. వశిష్ఠ దర్శకత్వంలో చిరంజీవి విశ్వంభర అనే సినిమా చేస్తున్నారు. ఈ సినిమాలో త్రిష హీరోయిన్ గా నటించింది. త్రిష వరుసగా 22 ఏళ్లుగా హీరోయిన్‌గా నటిస్తోంది. తాజాగా త్రిష ఓ స్టార్ హీరో పై చేసిన కామెంట్స్ ఇప్పుడు సోషల్ మీడియాలో తెగ వైరల్ అవుతున్నాయి. ఆ హీరో నాకు ఎప్పుడూ ప్రత్యేకమే అని త్రిష చెప్పుకొచ్చారు.త్రిష తన కెరీర్ లో ఎంతో మంది హీరోలతో కలిసి పని చేసింది. అలాగే ఎన్నో సూపర్ హిట్స్ అందుకుంది. తాజాగా త్రిష ఓ ఇంటర్వ్యూలో పాల్గొంది. తనకు దళపతి విజయ్ అంటే ప్రత్యేక అభిమానం ఉంది అని తెలిపింది. ఆయన ఎప్పటికీ తనకు ప్రత్యేకమే అని చెప్పుకొచ్చింది త్రిష . అలాగే విజయ్ చాలా లవ్వబుల్ పర్సన్, అతనితో పని చేయడం ఎప్పటికీ గుర్తుండిపోతుంది అంటూ దళపతిని ఆకాశానికెత్తేసింది త్రిష. ఈ ఇద్దరూ కలిసి ఎన్నో సూపర్ హిట్ సినిమాల్లో నటించారు. ఇటీవలే లియో సినిమాలోనూ నటించారు. అలాగే విజయ్ నటించిన గోట్ సినిమాలో త్రిష స్పెషల్ సాంగ్ చేశారు.

# ఒంటరిగా వస్తా.. కలిసి మాట్లాడుకుందాం



మంచు ఫ్యామిలీలో గత కొన్ని రోజులుగా ఆస్తుల విషయంలో గొడవలు జరుగుతున్న విషయం తెలిసిందే. సంక్రాంతి సమయంలోనూ మరోసారి కుటుంబ వివాదాలు బయటపడ్డాయి. అయితే ఈ ఘటనకు సంబంధించి ఇద్దరిపై కేసులు కూడా నమోదయ్యాయి. ఇదిలావుంటే నిన్నటి నుంచి మంచు విష్ణు, మంచు మనోజ్‌లు ఎక్స్ (ట్విట్టర్) వేదికగా పరస్పర విమర్శలు గుప్పించుకుంటున్నారు. ఇప్పటికే విష్ణు, మనోజ్‌లు సింహం, కుక్క రిఫరెన్స్‌లు వాడగా.. ఇవి ట్విట్టర్‌లో హాట్ టాపిక్‌గా మారాయి. అయితే తాజాగా మంచు మనోజ్ పెట్టిన కూర్చొని మాట్లాడుకుందాం అనే పోస్ట్ ఒకటి ప్రస్తుతం వైరల్‌గా మారింది. నువ్వు చాలా క్యూట్. మనం కలిసి కూర్చొని మాట్లాడుకుందాం. నాన్న, ఇంట్లోని మహిళలు, ఉద్యోగులు మిగిలిన వాళ్లను పక్కనపెట్టి మనమే చర్చించుకుందాం. ఏం అంటావు.? ఈ మీటింగ్‌కి నేను ఒంటరిగానే వస్తాను అని మాటిస్తున్న. నీకు నచ్చిన వాళ్లను నువ్వు తీసుకురావచ్చు. లేదా మనం మంచి హెల్తీ డిబేట్ పెట్టుకుందాం. నీ కరెంట్‌తీగ అంటూ మనోజ్ రాసుకోచ్చాడు. అయితే ఈ పోస్ట్‌కి ఎవరిని ట్యాగ్ చేయలేదు మనోజ్. కానీ ఇది విష్ణుని ఉద్దేశించి మాత్రమే మనోజ్ పెట్టినట్లు నెటిజన్లు కామెంట్లు పెడుతున్నారు. కాగా దీనిపై విష్ణు ఏం అంటాడో చూడాలి.

Printed,Published by,Owened by GADDAM NAGARAJU & Printed at ,arun publication ,HNO 51/1 indhiramma colony,phase 1,nizampet, Hyderabad RNI. NO TELTEL/2022/83463 & Published at .HNO 3-123shivanagar colony,Ellanda, Wardhannapet, warangal 506313.. telangana
EDITOR : GADDAM NAGARAJU . CELL :9494923460 . Website : WWW.tharangalu.com Email : nagarajugaddam009@gmail.com